



# విజయభాను

హైదరాబాద్, సోమవారం 28-08-2017 | VIJAYABHANU DAILY HYDERABAD EDITION | సంపుటి : 36 సంచిక : 346 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన

- భూ సర్వే అందరి బాధ్యత
- రైతు సంఘాల ఏర్పాటు,
- పూర్తయ్యేంత వరకూ హైదరాబాద్ రావద్దు
- ప్రజలతోనే ఉండండి.. కార్యక్రమాలను విజయవంతం చేయండి
- ఎన్నికల సంగతి నేను చూసుకుంటా.. మళ్లీ అధికారం మనదే
- టీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల సమావేశంలో ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు



హైదరాబాద్: దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా చేపడుతున్న రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన, రైతు సంఘాల ఏర్పాటు కార్యక్రమాలు విజయవంతమయ్యేలా చూడాలని టీఆర్ఎస్ ప్రజాప్రతినిధులకు పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు పిలుపునిచ్చారు. రెండు కార్యక్రమాలు పూర్తయ్యేదాకా పార్టీ ప్రజాప్రతినిధులెవ్వరూ హైదరాబాద్‌లో కనిపించొద్దని చెప్పారు. రైతులతోనే ఉండి కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. గ్రామాల్లో అస్తవ్యస్తంగా ఉన్న భూ రికార్డులను ప్రక్షాళన చేయడమనే మహాయజ్ఞాన్ని ప్రభుత్వం చేపట్టిందని, దీనిద్వారా ఎన్నో సమస్యలు పరిష్కారమవుతాయని ఆయన అన్నారు. ఏ భూమి ఎవరిదో తెలియడంద్వారా వివాదాలు, ఘర్షణలకు చోటు ఉండదన్నారు. భూ రికార్డులను ప్రక్షాళనచేసే కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతోపాటు స్థానిక ప్రజాప్రతినిధులందరూ భాగస్వాములై, విజయవంతం చేయాలన్నారు. తెలంగాణ భవన్‌లో మంత్రులు, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సీఎం కేసీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రైతు సమన్వయ కమిటీలు, భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమాల గురించి సమగ్రంగా వారికి వివరించారు. రైతుల భూములకు సంబంధించి రికార్డుల్లో స్పష్టత ఉంటే వారు రుణాలు తీసుకోవడం సులువవుతుందని, భూమిపై హక్కుల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు. కష్టపడి తెలంగాణ సాధించుకున్నం. దీనిని బంగారు తెలంగాణగా మార్చుకోవాలి. ప్రజలు, రైతుల సమస్యలు పరిష్కరిస్తే వారే మనల్ని గెలిపించుకుంటరు. దీనికి మీరందరూ కష్టపడి పనిచేయాలి. గ్రామాల్లో అందుబాటులో ఉండాలి. ఈ కార్యక్రమం పూర్తి అయ్యేవరకు నియోజకవర్గంలోనే ఉండాలి. హైదరాబాద్‌లో ఎవ్వరూ కనపడొద్దు. ఏమైనా పనులుంటే వాయిదా వేసుకోండి అని సీఎం కేసీఆర్ చెప్పారని సమాచారం. రైతు కమిటీలు, భూ రికార్డుల ప్రక్షాళన నియోజకవర్గాల వారీగా తరువాయి 2లో

### ప్రతీ ఒక్కరూ చట్టాలను

## గౌరవించాల్సిందే

### చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే తప్పించుకోలేరు



దిల్లీ: దేశంలో ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవించాల్సిందేనని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఎవరు వీటిని అతిక్రమించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆదివారం 35వ మన్ కీ బాత్ కార్యాక్రమంలో ఆయన మాట్లాడారు. దేశంలో ఏ రూపంలోనూ హింసను సహించబోమన్నారు. తప్పు చేసిన ప్రతి ఒక్కరికీ శిక్ష పడుతుందని, చట్టం ముందు అందరూ సమానులేే అని హరియాణాలో జరిగిన హింసాత్మక ఘటనలను ఉదహరిస్తూ పేర్కొన్నారు. కులం, తీవ్రవాదం, లంచగొండితనం, అపరిశుభ్రత నుంచి దేశాన్ని కాపాడుతామని ప్రజలందరూ ప్రతినబూనాలని పిలుపునిచ్చారు. నూతన ఆర్థిక, పన్ను విధానాలు.. నిజాయతీ సంస్కృతిని పెంపొందిస్తాయని అన్నారు. ఈ నెల ఆగస్టు 28తో ప్రధాన మంత్రి జన్ ధన్ యోజనకు మూడేళ్లు గడుస్తాయని పేర్కొన్నారు.

వచ్చే ఉపాధ్యాయ దినోత్సవం రోజున నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడం, తరువాయి 2లో



## ముద్రగడ పాదయాత్ర

- కిర్లంపూడిలో తీవ్ర ఉత్కంఠ
- భారీ మద్దతుదారులతో యాత్ర
- చేతులు ఎత్తేసిన పోలీసులు

కిర్లంపూడి: గత కొన్నిరోజులుగా 'ఛలో అమరావతి' పేరిట పాదయాత్ర చేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్న తరువాయి 2లో

## ధర్మం, న్యాయం వైపు నిలబడండి

- కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రచారం
- జగన్ సీఎం అంటూ నినాదాలతో మార్మోగిన అన్నమ్మఘాట్
- మన పాలనలో కౌన్సిల్‌ను అభివృద్ధి చేసుకుందాం
- అగ్రిగోల్డ్ బాధితులతోసహా అందరికీ అండగా ఉంటా
- వైకాపా నేత వైఎస్ జగన్



కాకినాడ: హామీలు అమలు చేయని వారికి మీ ఓటుతో బుద్ధి చెప్పాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి కాకినాడ ఓటర్లకు పిలుపునిచ్చారు. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అన్నమ్మఘాట్ సెంటర్ లో వైఎస్ జగన్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా భారీగా తరలివచ్చిన జనసందోహాన్ని ఉద్దేశించి ఆయన ప్రసంగించారు.

గత ఎన్నికల సమయంలో ఎన్నో హామీలు ఇచ్చిన చంద్రబాబు నాయుడు ఒక్క హామీని కూడా నెరవేర్చలేకపోయారని అన్నారు. వైఎస్సార్సీపీకి ఓటు వేస్తే మురిగిరిగిపోయినట్టేనని చంద్రబాబు వ్యాఖ్యలు చేస్తున్నారని, కానీ, చంద్రబాబుకు ఓటు వేస్తే అది మురిగిపోతుందని జగన్ పేర్కొన్నారు. 'ఏడాదిన్నర తర్వాత ఎన్నికలు వస్తాయని చంద్రబాబే చెబుతున్నారు. ఆ లెక్కన్న రాబోయేది మన పాలనే. మన పాలనలో కాకినాడ కౌన్సిల్‌ను అన్ని తరువాయి 2లో

## మతాల మధ్య విభేదాలను సృష్టించే శక్తులపై అప్రమత్తం



కరీంనగర్ : మతాల మధ్య విభేదాలను సృష్టించేందుకు ప్రయత్నించే శక్తులపై అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ వి.బి కమలాసన్‌రెడ్డి అన్నారు. ఫేస్‌బుక్, వాట్సాప్ లాంటి సామాజిక మాధ్యమాల్లో మత విశ్వాసాలకు భంగం కలిగించేలా వచ్చే పోస్టులపై వెంటనే పోలీసులకు సమాచారం అందిస్తే సదరు వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కరీంనగర్‌లోని కశ్మీర్‌గడ్డలో కమిషనర్ వి.బి కమలాసన్‌రెడ్డి ముస్లిం మత పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కమిషనరేట్ పరిధిలో వివిధ మతాల విశ్వాసాలకు భంగం కలుగకుండా, విద్వేషాలు తలెత్తకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. గణేష్, బక్రీద్ పండుగల సందర్భంగా ప్రతి ప్రాంతంలో రేయింబవళ్లు పెట్రోలింగ్ నిర్వహిస్తూ పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కరీంనగర్ స్మార్ట్‌సిటీ ప్రకటన ద్వారా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అభివృద్ధి పనుల ద్వారా ఇక్కడి నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయని చెప్పారు. శాంతిభద్రతలు అదుపులో ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని, శాంతి భద్రతల పరిరక్షణ చర్యలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. మహమూద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏసీపీ జె.రామారావు, రెండో ఠాణా సీఐ మహేష్‌గౌడ్, కార్పొరేటర్లు బుచ్చిరెడ్డి, రమణ, ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.

## కేర్‌లో అంతర్జాతీయ రైనోప్లాస్టీ కార్యశాల



బంజారాహిల్స్: వైద్య విభాగంలో బహిరంగ సదస్సులు నిర్వహించడం వల్ల ఆయా అంశాలను మరింత క్షుణ్ణంగా యువ వైద్యులు నేర్చుకొనే వెసులుబాటు కలుగుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కుటుంబ ఆరోగ్యశాఖ ముఖ్య తరువాయి 2లో




### టేకిట్-ఈజీ



ఇలా అయితే మన నేత ఎప్పటికి అమరావతి చేరేను? మనం ఇంటికి ఎప్పుడు చేరతామో తెలియడం లేదు!!

## మున్నూరు కాపుల సంక్షేమానికి.. రూ.10 కోట్లు కేటాయించాలి




బర్కత్‌పుర: మున్నూరు కాపుల సంక్షేమానికి రూ.10 కోట్లు, నగరంలో పదెకరాల స్థలం కేటాయించాలని తెలంగాణ మున్నూరుకాపు అసోసియేషన్ ఐక్య కార్యాచరణ సమితి నేతలు ప్రభుత్వాన్ని కోరారు. బర్కత్‌పుర తుల్జాభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఐకాస రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండ దేవయ్య, ప్రతినిధి బుక్కా వేణుగోపాల్ తదితరులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మున్నూరుకాపుల జనాభా గణన తమ ఐకాస ఆధ్వర్యంలో చేస్తున్నామని చెప్పారు. సమావేశంలో మున్నూరుకాపు ప్రతినిధులు మంగళారపు లక్ష్మణ్, వెంకటేశ్వర్లు, గాదె తరువాయి 2లో

# హైదరాబాద్ ప్రాంతీయ వార్తలు

## డీడబ్ల్యూఓగా బాధ్యతలు స్వీకరించిన సిడాం దత్తు

ఎదులాపురం: జిల్లా మైనారిటీ అధికారి(డీడబ్ల్యూఓ)గా సిడాం దత్తు బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు ఇక్కడ డీడబ్ల్యూఓగా పని చేసిన నదీముల్లాఖాన్‌పై పలు అవినీతి ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో దత్తును నియమిస్తూ ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆయన బాధ్యతలు స్వీకరించారు. సిడాం దత్తు గతంలో నేరడిగొండ, ఆదిలాబాద్, లోహెస్రా, ముధోల్ తహసీల్దార్‌గా పని చేశారు. ఆయనకు ఆరు నెలల క్రితం డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి లభించగా ఇటీవల డీడబ్ల్యూఓగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. బాధ్యతలు స్వీకరించిన ఆయనను ఉర్దూ గ్రంథాలయ నిర్వాహకుడు ముజీబ్‌తో పాటు పలు ఉర్దూ మాధ్యమ గురుకుల పాఠశాలల ప్రిన్సిపళ్లు అభినందించారు. మైనారిటీల అభివృద్ధికి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను సమర్థంగా అమలు చేసి వారికి లబ్ధి చేకూర్చటంతో పాటు పారదర్శకంగా వ్యవహరిస్తానని సిడాం దత్తు పేర్కొన్నారు. అయితే మైనార్టీలు కూడా వారి సహకారాన్ని అందించాలని కోరారు.

## గ్యాస్ రీఫిల్లింగ్ కేంద్రాలపై దాడులు



ఖమ్మం : ఖమ్మం నగరంలో అక్రమంగా గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తున్న కేంద్రాలపై దాడులు నిర్వహించి నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు టాస్క్‌ఫోర్సు విభాగం ఇన్‌ఛార్జి ఏసీపీ ఇస్మాయిల్ తెలిపారు. శనివారం సీసీఎస్ పోలీసు స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు తెలిపారు. ఖమ్మం టాస్క్‌ఫోర్సు విభాగం సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు అంజనేయులు, సదానిరంజన్ రెండు బృందాలుగా విడిపోయి నగరంలో తనిఖీలు నిర్వహించారు. కమాన్‌బజార్, హవేలీ ప్రాంతాల్లో దుకాణ సముదాయాల్లో అక్రమంగా గ్యాస్‌ను కొందరు రీఫిల్లింగ్ చేస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్నారు. దాడుల్లో 30 పెద్దసిలిండర్లు, 43 చిన్న సిలిండర్లను స్వాధీనం చేసుకున్నామని ప్రకటించారు. ప్రమాదభరితమైన పరిస్థితుల్లో నేరస్తులు రీఫిల్లింగ్ చేస్తూ అక్రమంగా వినియోగదారులను దోచుకుంటున్నారని పేర్కొన్నారు. రూ.560 విలువైన పద్నాలుగు కేజీల సిలిండర్ నుంచి చిన్న సిలిండర్లకు రీఫిల్లింగ్ చేస్తూ రూ.1310 ఆర్జిస్తున్నారని వివరంచారు. నిందితులను పట్టుకుని పౌరసరఫరాల శాఖకు అప్పగిస్తున్నామని వెల్లడించారు. కేసు నమోదు చేసి రిమాండ్ చేస్తామని స్పష్టం చేశారు.

## నల్గొండకు నీటి తరలింపు సరికాదు

మహబూబ్‌నగర్ : పాలమూరు ఎత్తిపోతల పథకం ద్వారా డిండి పేరిట నల్గొండ జిల్లాకు నీరు తరలించడం సరికాదని తెలంగాణ రాజకీయ ఐకాస నాయకులు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని మార్కెట్ ప్రాంతంలో నీటి తరలింపు, నిర్వాసితులకు జరుగుతున్న అన్యాయంపై కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐకాస జిల్లా సహ ఛైర్మన్‌లు నర్సింహయ్య, సాయిబాబా, పట్టణ సహ ఛైర్మన్ పురుషోత్తం, నాయకులు నరేందర్‌రాజ్, మల్లేశ్, సురేష్‌కుమార్, శివకుమార్, శ్యాం సుందర్ తదితరు లు పాల్గొన్నారు. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని రెండు భాగాలుగా విభజించి జూరాల నుంచి కూడా నీటిని తీసు కోవాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టు లను పూర్తిచేసి సాగునీటిని అందజేయాలని సూచించారు

## సుంకేసుల డ్యాంపై నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన



రాజోలి : వినాయక ఉత్సవాల అనంతరం నిర్వహించే నిమజ్జన కార్యక్రమానికి సంబంధించి రెవెన్యూ, పోలీసు అధికారులు రాజోలి శివారులోని తుంగభద్ర నది వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. తుంగభద్ర జలాశయంతోపాటు చుట్టుపక్కల గ్రామాల్లో ఎక్కడా నీరు లేక పోవడంతో డ్యాం గేట్ల వద్ద దిగువ భాగంలో నిలిచి ఉన్న నీటిలో నిమజ్జన కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు. రాయలసీమలోని గ్రామాలతో పాటు, మండలంలోని గ్రామాల నుంచి పెద్ద ఎత్తున విగ్రహాలు నిమజ్జనానికి తరలి రావచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎలాంటి ప్రమాదాలకు చోటు లేకుండా డ్యాం పై నుంచి విగ్రహాలను కిందకు దింపేలా చర్యలు చేపట్టాలని అధికారులు నిర్ణయించారు. డ్యాం పరిసరాల్లో వెలుగుల కోసం ప్రత్యేక బల్బులను ఏర్పాటు చేయాలని తహశీల్దార్ వరలక్ష్మి, ఎస్సై మధుసూదన్ రెడ్డి డ్యాం సిబ్బందికి సూచించారు. విగ్రహాల వూరేగింపు మార్గం వెళ్లే దారులను నక్షా ద్వారా పరిశీలించారు. డ్యాం రహదారి పొడవునా బందోబస్తు ఏర్పాటు చేస్తామని, దిగువ కరకట్ట ద్వారా ఖాళీ ట్రాక్టర్లను పంపిస్తామని ఎస్సై తెలిపారు. 20 మంది పోలీసు సిబ్బంది, ఇద్దరు ఎస్సైలతో బందోబస్తు నిర్వహించనున్నట్లు ఎస్సై తహశీల్దార్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ఉశేన్, డ్యాం లష్కర్ మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## దళితులపై దాడులను అరికట్టాలని వినతి

### ఎస్సీ, ఎస్టీ కమిషన్ జాతీయ సభ్యుడిని కలిసిన జిల్లా నేతలు

శాంతినగర్ : దళితులపై దాడులు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని వాటిని అరికట్టేలా చర్యలు చేపట్టాలని జిల్లా ఐకాస ఛైర్మన్ దుర్గం రాజశ్వర్, అంబేద్కర్ మెమోరియల్ జిల్లా అధ్యక్షుడు రాంచందర్ మహాత్మేలు ఎస్సీ, ఎస్టీ కమీషన్ జాతీయ సభ్యుడు కె.రాములును కలిసి విన్నవించారు. దిల్లీలోని లోక్‌నాయక్ భవన్‌లో ఆయనను కలిసి వినతిపత్రం అందజేశామన్నారు. వారు మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లా నేరెళ్లలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న దళితులపై తెలంగాణ ప్రభుత్వం పోలీసులతో దౌర్జన్యంగా కర్రలతో కొట్టించిందన్నారు. జిల్లాలో కొంతమంది దళితులు అగ్రవర్ణాల దురహంకారానికి గురవుతూ అట్రాసిటీ కేసులు నమోదవుతున్నా అధికారుల సరైన విచారణ లేక కేసులు మధ్యలోనే సమసిపోతున్నాయన్నారు. దళితబస్తీ పేరిట ఎస్సీ లబ్ధిదారులకు అందించే భూముల్లో అన్యాయం జరుగుతుందన్నారు. బేలలో జరిగిన దళితుడు కాంబ్లే ఉత్తం హత్య కేసులో పోలీసులు సరైన విచారణ చేయకుండా జాప్యం చేయడంపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ సమస్యలను విన్నవించినట్లు పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి ఎస్సీ, ఎస్టీ కమిషన్ జాతీయ అధ్యక్షుడిని జిల్లాకు ఆహ్వానించగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## అమ్మవారి అభిషేకానికి అర్చకుల గైర్హాజరు

### పనితీరు మార్చుకోవాలని ఆదేశాలు జారీ చేసిన ఆలయ ఈవో

బాసర : తమ వ్యవహారశైలితో నిత్యం వివాదాలు చుట్టుముట్టినా బాసర సరస్వతీ ఆలయ అర్చకుల తీరు మారటం లేదు. తాజాగా అమ్మవారి అభిషేక కార్యక్రమానికి పలువురు అర్చకులు హాజరు కాకపోవటం ఆలయంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ప్రతిరోజూ ముగ్గురు అర్చకులు అభిషేకానికి హాజరుకావాల్సి ఉండగా అందరు హాజరుకావటంలేదు. తమ వీలును బట్టి ఒకరిద్దరు అర్చకులు వచ్చి అభిషేకాన్ని ముగిస్తున్నారనే ఆరోపణలున్నాయి. తాజాగా వినాయకచవితి రోజు అభిషేక కార్యక్రమానికి ఒక అర్చకుడు హాజరుకాకపోగా మరొకరు కార్యక్రమానికి వచ్చి పూజ మధ్యలో వెళ్లిపోయారు. స్థానాచార్య ఒక్కరే అభిషేకపూజ, హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్చకుల గైర్హాజరు విషయం తెలిసిన ఆలయ ఈవో సుధాకర్‌రెడ్డి పనితీరు మార్చుకోవాలని ఆలయ వైదిక సిబ్బందికి ఆదేశాలు జారీచేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణ చర్యలకు ఉపక్రమిస్తామని ఆదేశాలు జారీ చేశారు.

## 639 అడుగులకు పెరిగిన మూసీ నీటిమట్టం

కేతేపల్లి : జిల్లాలో నాగార్జునసాగర్ తర్వాత రెండో పెద్దజలాశయమైన మూసీ ప్రాజెక్టు నీటిమట్టం 639 అడుగులకు చేరుకుంది. ప్రాజెక్టు ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న వర్షాలకు జలాశయంలోకి వరదనీరు వచ్చి చేరుతోంది. మూసీ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 645 అడుగులు కాగా శనివారం సాయంత్రానికి 639 అడుగులకు చేరింది. ఎగువ ప్రాంతాల నుంచి 400 క్యూసెక్కుల వరదనీరు వస్తోంది. జలాశయం పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 4.4 టీఎంసీలు కాగా ప్రస్తుతం 2.9 టీఎంసీల నీరు ఉన్నట్లు మూసీ ప్రాజెక్టు ఇంజినీర్ ఎన్.రమేష్ తెలిపారు. ప్రాజెక్టులో నీటిమట్టం పెరుగుతుండటంతో నీటిపారుదల శాఖ అధికారులు, సిబ్బంది డ్యామ్‌పైనే మకాంవేసి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. వానాకాలం సీజనులోనే మూసీ నిండుతుండటంతో ఆయకట్టు రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

## 4.40 లక్షల మందికి టీకాల పంపిణే లక్ష్యం: డీఎంహెచ్‌వో

దేవరకొండ : తట్టు వ్యాధిని పారదోలేందుకు వైద్యఆరోగ్యశాఖ పనిచేస్తోందని, జిల్లాలో 4.40 లక్షల మంది బాలబాలికలకు ఈ టీకా ఇచ్చేందుకు చర్యలు చేపడుతున్నామని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ భానుప్రసాద్ అన్నారు. శనివారం పట్టణంలోని కృష్ణవేణి పాఠశాలలో చిన్నారులకు టీకా ఇచ్చారు. కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. ఇప్పటికి 50 శాతం టీకాల పంపిణీ పూర్తిచేశామని, ఎక్కడా ఎలాంటి అవాంతరాలు ఏర్పడకుండా పకడ్బందీగా నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో నరహరి, ప్రసాద్, లింగయ్య, భవాని, కృష్ణవేణి పాఠశాల యజమాన్యం రాజ్‌కుమార్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోరాటాలతో మహిళల హక్కుల సాధన



సిద్దిపేట : పురుషులతో సమానమైన సామర్థ్యాలు కలిగి ఉన్నా మహిళలను ఇంకా వివక్ష వెంటాడుతోందని మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ భవాని అన్నారు. సిద్దిపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో మహిళా సమానత్వ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ఆమె మాట్లాడుతూ.. కుటుంబాన్ని సమర్థంగా మహిళలు మాత్రమే నిర్వహిస్తారన్నారు. హక్కులను పోరాడి సాధించుకోవాలన్నారు. వైస్ ప్రిన్సిపల్ రవికుమార్ మాట్లాడుతూ.. ప్రశ్నించేతత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. అన్ని రంగాల్లో ప్రతిభ చాటుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తెలుగు, అర్థశాస్త్ర అధ్యాపకులు నిర్మలాకుమారి, భవాని మాట్లాడుతూ.. చదువుతో హక్కులు సాధించుకోవచ్చన్నారు. అనంతరం ప్రిన్సిపల్‌ను సత్కరించారు. అధ్యాపకులు శైలజ, సరోజ, జ్యోత్స్న, రమణి తదితరులు ఉన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, మారుతున్న సమాజంలో ప్రత్యేకతను చాటాలని ప్రిన్సిపల్ భవాని అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ఆధ్వర్యంలో మహిళా సమానత్వ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కుటుంబ స్థాయి నుంచి ప్రపంచస్థాయి వరకు మహిళలు అనేక అంశాల్లో ప్రతిభ కనబర్చుతున్నారని తెలిపారు.

అధ్యాపకురాలు జ్యోతి, టీఎస్‌కేజీ ప్రతినిధి శ్వేత, ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి సువర్ణాదేవి మాట్లాడారు. అన్నిరంగాల్లో తమదైన పాత్రను పోషించాలన్నారు. పలువురు అధ్యాప కులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన భౌతిక, రసాయనశాస్త్ర కార్యశాల

### ప్రయోగాల్లో మెలకువలు నేర్చుకున్న ఉపాధ్యాయులు

ఆదిలాబాద్ అర్బన్: ఉపాధ్యాయులకు ప్రయోగాల్లో మెలకువలు, మేధోసంపత్తిని పెంపొదించేందుకు జిల్లా కేంద్రంలో నిర్వహించిన భౌతిక, రసాయనశాస్త్ర కార్యశాల శనివారం ప్రారంభమైంది. స్థానిక ఎస్టీయూ భవన్‌లో జిల్లా భౌతిక, రసాయనశాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి పురపాలక అధ్యక్షురాలు రంగినేని మనీష ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ భౌతిక,రసాయనశాస్త్రంలో ప్రయోగాల చేసేందుకు ఇలాంటి కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులు వీటి పట్ల అనుభవం కలిగి ఉంటే విద్యార్థులతో ప్రయోగాలు చేయించడం సులువుగా మారడంతో పాటు వారిలో విషయ పరిజ్ఞానం పెంపొందించవచ్చని సూచించారు. అనంతరం సబ్జెక్టు నిపుణుడు భానుప్రసాద్ ఆయా విషయాల్లో ప్రయోగాలను చేసే విధానం గురించి వివరించారు. ముఖ్యంగా ఉపాధ్యాయులు బృందాలుగా ఏర్పడి పాఠ్యాంశాల్లో ఉన్న ప్రయోగాలను స్వయంగా చేశారు.

ఈ కార్యక్రమం ఆదివారం సైతం కొనసాగనుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపవిద్యాధికారి రాథోడ్ శ్యాంరావు, భౌతిక,రసాయనశాస్త్ర ఫోరం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విద్యాసాగర్, చంద్రశేఖర్, ఉపాధ్యాయ సంఘాల నేతలు దారట్ల జీవన్, ఎ.వెంకట్, వినోద్‌రెడ్డి, చిల్క విలాస్, సోగల సుదర్శన్, జిల్లాలోని భౌతిక, రసాయనశాస్త్ర ఉపాధ్యాయులు హాజరయ్యారు.

## అణగారిన వర్గాల సాధికారత సాధనకు ఉద్యమించాలి

కల్వకుర్తి : దళితులు, అణగారిన వర్గాల సాధికారత సాధనకు కలిసి ఉద్యమించాలని కేవీపీఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పరశురాములు పిలుపునిచ్చారు. కల్వకుర్తి పట్టణంలో కేవీపీఎస్ డవిజన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పరశురాములు మాట్లాడుతూ పాలకుల అహంకారం కారణంగా నేటికీ రెండు తెలుగు రాష్ట్రాల్లో కుల వివక్ష తీవ్రంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కుల వివక్షను దూరం చేస్తూ దళితుల, అణగారిన వర్గాల శ్రేయస్సుకు కేవీపీఎస్ పోరాడుతోందన్నారు. ఇదే లక్ష్యంతో హైదరాబాద్‌లో ఈ నెల 27, 28వ తేదీల్లో దళిత్ శోషణ్ ముక్తి మంచ్ జాతీయ సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. ఈ సదస్సును విజయవంతం చేయడానికి కేవీపీఎస్ అనుబంధ సంస్థల నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

అనంతరం జాతీయ సదస్సుకు సంబం ధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ తాలూక ఉపాధ్యక్షుడు కేశవులు, కార్యదర్శి రామస్వామి, గిరిజన ఉద్యోగ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మహిపాల్ నాయక్, నాయకులు బాలీశ్వర్, ఎను, జంగ య్య, ఆంజనేయులు, లక్ష్మణ్, ఏపీ మల్లయ్య, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## హాయిగా కూర్చొని తమాషా చూస్తున్నారా..

### వైద్యారోగ్య శాఖ పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన జిల్లా పాలనాధికారి బుద్ధప్రకాష్ ఎం.జ్యోతి

ఎదులాపురం : హాయిగా కూర్చొని తమాషా చూస్తున్నారా.. పని తీరుపై ఏ మాత్రం సంతోషంగా లేను అంటూ ఆదిలాబాద్ జిల్లా పాలనాధికారి జిల్లా వైద్యారోగ్య శాఖ సమీక్ష సమావేశంలో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నెల 17 నుంచి ప్రారంభమైన ఎంఆర్ టీకా కార్యక్రమంపై వైద్యారోగ్య శాఖ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన ఈ కార్యక్రమంపై సుదీర్ఘంగా, పీహెచ్‌సీ, డిప్యూటీ డీఎంహెచ్ఓ పరిధిల వారీగా వివరాలు తెలుసుకుంటూ పైవిధంగా స్పందించారు. జిల్లా అధికారుల ఆజమాయిషీ లేకుండా పోవడం వల్లనే ఈ పరిస్థితి తలెత్తిందని, పనిచేయని వారిని పక్కకు పెట్టాలని, ఎవరికి ఎలాంటి మినహాయింపులు ఇవ్వొద్దని సూచించారు. అత్యంత ప్రాధాన్యమున్న ఎంఆర్ టీకా కార్యక్రమం కొనసాగుతుండగా చిలుకూరిలక్ష్మీనగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పత్తాలేకుండా పోవడంతో ఆయనను తొలగించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా 24వ తేదీనాటికి 80,839 మంది పిల్లలకు అంటే 37.40శాతం మందికే ఈ టీకాలు వేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానంగా పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో నిర్దేశిత లక్ష్యం పూర్తి చేయకపోవడం పట్ల సిబ్బంది పనితీరును తప్పు పట్టారు. మైనారిటీలు కొందరు ఈ టీకాలు వేసుకోవడానికి సుముఖంగా లేరన్న విషయం తెలుసుకొని మసీదుల ఇమాంలతో సమావేశాలు ఏర్పాటు చేసి టీకా ప్రయోజనాలను వివరించి అవగాహన కల్పించాలని సూచించారు. ఇతర రాష్ట్రాల్లో ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగుతుండగా మన జిల్లాలో వెనుకుబాటు ఎందుకని ప్రశ్నించారు. కేసీఆర్ కిట్ గురించి సమీక్షించారు. అనంతరం జిల్లాలో మలేరియా వ్యాధి గురించి సమీక్షిస్తూ పాజిటివ్ కేసులు వచ్చిన ప్రాంతాలను సంబంధిత వైద్యాధికారులు సందర్శిస్తున్నారా? లేదా? వారిని అడిగి తెలుసుకుంటూనే ఈ కేసులు ఉన్న ప్రాంతాలను డిప్యుటీ డీఎంహెచ్ఓలు సైతం సందర్శించి పరిస్థితిని తెలుసుకోవాలని సూచించారు. మలేరియా వ్యాధి ప్రబలకుండా తక్షణం స్పందించి నివారణ చర్యలు చేపట్టాలని లేనట్లయితే ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి రాజీవ్‌రాజ్, డీఐఓ తొడసం చందు, జిల్లా అదనపు వైద్యాధికారి కుమ్ర బాలు, డిప్యుటీ డీఎంహెచ్ఓలు పి.సాధన, యశ్వంతరావు, డబ్ల్యూహెచ్ఓ, యునిసెఫ్ ప్రతినిధులు చేతన్‌కార్తిక్, విక్రమ్‌రెడ్డి, జిల్లా అదనపు వైద్యాధికారిణి(కుష్టు) శోభా పవార్, ఎన్ఆర్‌హెచ్ఎం డీపీఎంఓ స్వామి, వివిధ పీహెచ్సీల వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు అన్యాయం జరిగితే వూరుకోం

### మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి



మెదక్ : కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా జిల్లాకు ఏ విధంగా నీళ్లు తీసుకువస్తారనే విషయమై ప్రభుత్వం సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్) ప్రకటించాలని పీసీసీ అధికార ప్రతినిధి, మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆయన స్థానిక ర.భ. అతిథిగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాళేశ్వరం ద్వారా జిల్లా సస్యశ్యామలం అవుతుందని చెబుతున్న ప్రభుత్వం సింగూర్ ప్రాజెక్టు, హల్దీ, బొల్లారం మత్తడి, ఘనపూర్ ఆనకట్టలకు దేని ద్వారా నీళ్లను నింపుతారో అనే విషయమై పూర్తి డీపీఆర్ ప్రజల ముందు ఉంచలేదన్నారు. ప్రాజెక్టు నిర్మాణం వల్ల జిల్లాలో రైతులకు సంబంధించి ఎంతమేర భూములు కోల్పోతున్న విషయం ఇంతవరకు ప్రకటించలేదని, దీంతో అన్నదాతల్లో ఆందోళన నెలకొందన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం మాత్రమే భూములు కోల్పోయే రైతులకు పరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రాజెక్టుల నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదని, దివంగత వైఎస్ హయాంలో జలయజ్ఞం నిర్వహిచి తెలంగాణలోని అప్పటి తొమ్మిది జిల్లాల్లో సాగునీరు అందించినట్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి అయ్యే రూ.80,000 కోట్లలో ఇప్పటి వరకు పదివేల కోట్లు వేటికి వినియోగించారో ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రాజెక్టు విషయంలో రైతులకు అన్యాయం జరిగితే వూరుకోమని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ గురించి తనతోపాటు ఆయా మండలాలు, గ్రామాల ప్రజాప్రతినిధులకు, పార్టీ అధ్యక్షులకు ఎటువంటి సమాచారం లేదన్నారు. పూర్తిగా అధికార తెరాస పార్టీ సమావేశంలా కొనసాగిందని పేర్కొన్నారు. ప్రాజెక్టుకు వ్యతిరేకం కాదని చెబుతున్నా అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు. మల్లన్నసాగర్ ప్రాజెక్టుతో సిద్దిపేట జిల్లాకు మాత్రమే ప్రయోజనం చేకూరుతుందని, మెదక్ జిల్లాకు ఎలాంటి ఉపయోగం ఉండదన్నారు.

అనంతరం శశిధర్‌రెడ్డి పార్టీ నాయకులతో కలిసి కలెక్టరేట్‌కు తరలివెళ్లారు. డీఆర్వో రామానుజచార్యులకు వినతిపత్రం అందజేశారు. సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, డీసీసీ ఉపాధ్యక్షులు మామిళ్ల ఆంజనేయులు, నాయకులు మల్లప్ప, సిద్దిరాములు, సలీం తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### ఒప్పందాలు.. యుద్ధాలు..

చైనాతో డోక్లామ్ వివాదం రగులుతున్న నేపథ్యంలో నేపాల్ ప్రధాని షేర్ బహదుర్ దేవుబా భారత పర్యటనకు రావడం, ఒప్పందాలు కుదుర్చుకోవడం హర్షణీయమైన పరిణామం. ఊహించిన రీతిలోనే దేవుబాకు ఘనస్వాగతం లభించింది. ప్రధాని నరేంద్ర మోదీ, దేవుబా మధ్య సమగ్ర చర్చలు సాగడంతో పాటు రెండు దేశాల మధ్య ఎనిమిది ఒప్పందాలపై సంతకా లు జరిగాయి. సందర్భానుసారం ప్రాంతీయ సంబంధాలు, వ్యూహాత్మక అంశాలు చర్చకు వచ్చాయి. దేవుబా ఉన్నతస్థాయి వ్యాపార బృందంతో తరలివచ్చారు కనుక వాణిజ్యం ప్రధానాంశమైంది. సరిహద్దు మీదుగా సాగే రెండు విద్యుత్ లైన్స్‌ను ఇరువురు ప్రధానులు ఉమ్మడి గా ప్రారంభించారు. నేపాల్ సర్వతోముఖాభివృద్ధికి భారత్ కట్టుబడి ఉంటుందని ప్రధాని మోదీ ఉమ్మడి పత్రికా సమావేశంలో హామీ ఇచ్చారు. నేపాల్ భారత వ్యతిరేక కార్యకలాపాలకు వేదిక కాబోదని నేపాల్ ప్రధాని దేవుబా హామీ ఇచ్చారు. నేపాల్ అభివృద్ధిలో భాగస్వామి కావడం భారత్ అదృష్టమనీ, ఇంధనం, జలవనరులు తదితర రంగాలలో ప్రాజెక్టుల కోసం రెండు దేశా లు ఉమ్మడి కృషి సాగిస్తున్నాయని ప్రధాని మోదీ వివరించారు. నేపాల్‌లో భారత్ చేపట్టే జలవిద్యుత్ కేంద్రానికి (అరుణ్ 3) భూమిని సమకూర్చినట్టు వెల్లడించిన దేవుబా, ఈ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి రావాలని ప్రధాని మోదీని ఆహ్వానించారు. ఇటీవలి వరకు రెండు దేశాల మధ్య ఉద్రిక్త సంబంధాలే ఉన్నాయి. హటాత్తుగా ఈ ఇచ్చికోవడం, పుచ్చుకోవడం సాగడం వెనుక డోక్లామ్ వివాద నేపథ్యం ఉన్నది. నేపాల్‌తో సత్సంబంధాల విషయంలో భారత్ అప్రమత్తమైందని తెలుస్తూనే ఉన్నది. డోక్లామ్ వివాదం తలెత్తగానే భూటాన్ యథావిధిగా భారత్ అనుకూల వైఖరి తీసుకున్నది. కానీ నేపాల్ ఇందుకు భిన్నంగా తాము తటస్థంగా ఉంటామని ప్రకటించింది. నేపాల్ విదేశాం గ మంత్రి కృష్ణ బహదూర్ మహరా తమ తటస్థ వైఖరిని పదిహేను రోజుల కిందట స్పష్టం చేశారు. (భారత్- చైనా) సరిహద్దు వివాదంలో నేపాల్‌ను ఈ వైపు లేదా ఆ వైపు లాగడం జరుగదు. భారత్, చైనా శాంతియుతంగా దౌత్య మార్గాల ద్వారా వివాదాన్ని పరిష్కరించుకోవాలని నేపాల్ కోరుకుంటున్నది అని ఆయన వివరించారు. డోక్లామ్ వివాదం తలెత్తిన తరువాత ఢిల్లీలోని చైనా రాయబారి స్వయంగా నేపాల్ రాయబార కార్యాలయానికి వెళ్ళి మంతనాలు జరిపారు. నేపాల్ తటస్థ దేశం శాంతియుత పరిష్కారాన్ని కోరుతున్నది అంటూ ఢిల్లీలోని నేపాల్ రాయబారి దీప్ కుమార్ భారత్ అనుకూల వైఖరి తీసుకోవడం లేదని స్పష్టంగానే చెప్పారు. డోక్లామ్ గొడవ సాగుతుండగానే చైనా ఉప ప్రధాని వాంగ్ యాంగ్ పాకిస్థాన్‌లో స్వాతం త్ర్య వేడుకలకు హాజరై అక్కడి నుంచి నేపాల్ సందర్శించారు. ఈ సందర్భంగా నేపాల్‌తో ఇంధనంతో పాటు అనేక రంగాలలో ఒప్పందాలు కుదుర్చుకున్నారు. వచ్చే అక్టోబరులో చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్ నేపాల్ పర్యటిస్తున్నారు. నేపాల్‌ను తటస్థం గా మార్చడంలో చైనా విజయవంతమైందనేది స్పష్టం. డోక్లామ్ ప్రాంతంలో భారత్‌పై ఎదురు సవాళ్లు విసురుతున్న చైనా తాము కశ్మీర్‌లో, కాలాపానీలో ప్రవేశిస్తే ఎట్లా ఉంటుందని హెచ్చరించిం ది. డోక్లామ్ చైనా, భారత్, భూటాన్ దేశాల కూడలిలో ఉన్నది. ఇదే విధంగా కశ్మీర్ భారత్, చైనా, పాకిస్థాన్ సరిహద్దులో ఉన్న ప్రాంతం. కాలాపానీ భారత్, చైనా, నేపాల్ కూడలి. చైనా బెదిరింపుల నేపథ్యంలో భారత్‌కు నేపాల్‌తో ఉద్రిక్తతలను సడలించుకోవలసిన తక్షణ అవసరం ఏర్పడ్డది. ఈ నేపథ్యంలోనే దేవుబా భారత్ పర్యటనకు ప్రాధాన్యం ఏర్పడ్డది. నేపాల్‌లో ఎవరు అధికారం చేపట్టినా తమ మొదటి పర్యటనగా భారత్‌ను సందర్శిస్తారు. దేవుబా కూడా మొదటి విదేశీ పర్యటనగా ఢిల్లీలో అడుగు పెట్టారు. కానీ జూన్‌లో అధికారం చేపట్టిన దేవుబా ఢిల్లీ రావడానికి ముందే, నేపాల్‌తో ద్వైపాక్షిక సంబంధాలను పటిష్టం చేసుకోవడంలో చైనా వేగంగా పావులు కదిపింది. భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తత చైనాకు అనుకూలంగా కలిసివచ్చింది. నేపాల్‌లో మధేసి ఆందోళన మూలంగా 2015 సెప్టెంబరు నుంచి 2016 ఫిబ్ర వరి వరకు ఆ దేశానికి భారత్ నుంచి రవాణా సదుపాయాలు నిలిచిపోయాయి. మందులు, వంటగ్యాస్ మొదలుకొని అనేక వస్తువులకు కొరత ఏర్పడటంతో భారత్ వ్యతిరేకత ప్రబలింది. పథకం ప్రకారం భారత్ తమపై ఒత్తిడి తెస్తున్నదనే అభిప్రాయం నేపాలీలకు ఏర్పడ్డది. దీనిని చైనా అనుకూలంగా మలుచుకున్నది. పెద్ద ఎత్తున నిత్యావసర వస్తువులు సరఫరా చేసింది. రవాణా కోసం దాదాపు ముప్ఫై మార్గాలను తెరిచింది. గత ఏడాది నేపాల్‌కు రుణ సహాయం అందించిన దేశాలలో చైనా భారత్‌ను అధిగమించింది. వన్ బెల్ట్ వన్ రోడ్ సమావేశాన్ని భార త్ బహిష్కరిస్తే, నేపాల్ మాత్రం హాజరైంది. చైనా ఒక్క నేపాల్‌తోనే కాదు, భారత్ పొరుగు దేశాలన్నిటితోనూ సాన్నిహిత్యం పెంచుకుంటూ తన ప్రాబల్యాన్ని విస్తరించుకుంటున్నది.

# గజరాజులకు చవితి పూజ



మైసూరు : వినాయక చవితి సందర్భంగా దసరా ఏనుగులకు ప్రత్యేక పూజల్ని నిర్వహించారు. మైసూరు ప్యాలెస్ మైదానంలో సేద తీరుతున్న ఎనిమిది ఏనుగులకు జిల్లా అధికారి రందీప్, మేయరు రవికుమార్, ఎమ్మెల్యే సోమశేఖర్ తదితరులు పూజ చేశారు. వాటికి ఆత్మీయంగా బెల్లం, చెరకు గడల్ని తినిపించారు. వినాయక చవితి నేపథ్యంలో శుక్రవారం వీటిని ప్రత్యేకంగా అలంకరించారు. సంప్రదాయం ప్రకారం ఏటా ఇలా పూజల్ని నిర్వహిస్తారు. దసరా ఉత్సవాలు సజావుగా కొనసాగాలని ఈ సందర్భంగా పార్థించారు.

సంప్రదాయ ఉత్సవాలు

సంప్రదాయం ప్రకారమే దసరా ఉత్సవాలు కొనసాగుతాయని మహారాజు యదువీర్ కృష్ణదత్త చామరాజ ఒడెయరు స్పష్టం చేశారు. ప్యాలెస్‌లో ఉత్సవాల నిర్వహణపై ఎలాంటి సందేహాలు వద్దన్నారు. మహారాణి త్రిషికా ఆ సమయంలో ప్రసవించే అవకాశం ఉన్నందున ప్యాలెస్‌లో ఉత్సవాల నిర్వహణకు ఆటంకం ఏర్పడుతుందనే అభిప్రాయంపై మహారాజు స్పందించారు. పెద్దలు నిర్ణయించిన ప్రకారమే ఉత్సవాలు ఉంటాయని తెలిపారు. ఏస్థాయిలో నిర్వహించాలో రాజమాత నిర?యిస్తారని చెప్పారు.

దేశీయతకు అగ్రస్థానం

దసరా ఉత్సవాల సందర్భంగా నగరంలో నిర్వహించే వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో దేశీయతకు పెద్దపీట వేయాలని కన్నడ సంస్కృతి శాఖ మంత్రి ఉమాశ్రీ సూచించారు. జిల్లా అధికారి కార్యాలయంలో ఉన్నతస్థాయి అధికారుల సమావేశంలో ఆమె పాల్గొన్నారు. దసరా వూరేగింపులో దిల్లీలో గణతంత్ర వేడుకల తరహాలో కళాకారులకు ఒకే రంగు దుస్తులుంటే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. సాంస్కృతిక ఉత్సవాల్లో స్థానిక కళాకారులకు ప్రాధాన్యమివ్వాలన్నారు. ఉత్సవాల్లో ప్యాలెస్ ఎదుట, టౌన్‌హాల్, గంగోత్రి ఆరుబయలు సభాంగణంతో పాటు వివిధ ప్రాంతాల్లో సాంస్కృతిక కార్యక్రమాల్ని నిర్వహించనున్న విషయం తెలిసిందే.

# నారాయణి శక్తి పీఠానికి ప్రకృతి శోభ ఇకో పార్కు

## అక్టోబరులో ప్రారంభానికి సన్నాహాలు



బ్రహ్మపుర : గంజాం జిల్లాలోని సుప్రసిద్ధ పర్యటక, ఆధ్యాత్మిక నారాయణి శక్తిపీఠం ప్రకృతి అందాలకు నెలవు. ఈ కేంద్రం చుట్టూ అందాలొలికే పర్వతశ్రేణులు, దట్టమైన భలేరీ అడవుల్లో ఎత్తయిన వృక్షరాజాలు ప్రకృతి ప్రేమికులు, సందర్శకులకు రా రమ్మని స్వాగతిస్తాయి. లంగలేశ్వరకు సమీపాన 16వ నెంబరు జాతీయ రహదారికి నాలుగు కి.మీ.ల దూరాన గల నారాయణి కేంద్రానికి శీతాకాలంలో భక్తులు, సందర్శకుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. రాష్ట్ర, రాష్ట్రేతర ప్రాంతాల నుంచి వేలాదిమంది ఇక్కడ విహార యాత్రలు, వన భోజనాలకు వస్తుంటారు. ఈ కేంద్రాన్ని అదనపు ప్రకృతి అందాలతో సింగారించేందుకు రాష్ట్ర అటవీశాఖ నడుం బిగించింది. బ్రహ్మపుర అటవీ డివిజన్ ఆధ్వర్యంలో నారాయణి శక్తిపీఠం సమీపాన రహదారి పక్కన ఇకో పార్కు నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. సుమారు రెండు హెక్టార్ల విస్తీర్ణంలో రూపుదిద్దుకుంటున్న ఈ పార్కు నారాయణి వస్తున్న భక్తులు, సందర్శకులకు ప్రత్యేక ఆకర్షణ అవుతుందని బ్రహ్మపుర అటవీ అధికారి (డీఎఫ్ఓ) ఆశిష్ కుమార్ బెహరా న్యూస్‌టుడేకు చెప్పారు. వచ్చే అక్టోబరులో ఈ పార్కును ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

ఎన్నెన్నో ప్రత్యేకతల సమాహారం..

నారాయణిలోని ఇకో పార్కు ఎన్నెన్నో ప్రత్యేకతల సమాహారంగా తీర్చిదిద్దుతున్నారు. మొత్తం పార్కు ప్రాంతాన్ని రెండు భాగాలుగా విభజించారు. ఒక భాగంలో వాతావరణంలో వస్తున్న మార్పులు, అటవీ శాఖ చేపడుతున్న కార్యక్రమాలు, తీసుకుంటున్న చర్యలపై సందర్శకుల్లో చైతన్యం పెంచేందుకు బోర్డులు ఏర్పాటు చేస్తారు. అటవీ శాఖ సిబ్బంది సందర్శకులకు పర్యావరణ పరిరక్షణపై తీసుకోవాల్సిన చర్యలపై చైతన్యం కల్పిస్తారు. మరో భాగంలో 108 రకాల ఔషధీయ మొక్కల వనం, అన్ని రకాలు, రంగుల గులాబీల వనం ఏర్పాటు చేస్తారు. పార్కును చూసేందుకు వస్తున్న సందర్శకుల కోసం ఆకర్షణీయమైన కుటీరాలు నిర్మిస్తున్నారు. వివిధ చోట్ల సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేయనున్నారు. పార్కులో వివిధచోట్ల సందర్శకులు కూర్చునేందుకు పచ్చని గడ్డితో నేలను ముస్తాబు చేస్తున్నారు. ఫౌంటెన్లు ఏర్పాటు చేస్తున్నారు, కనుమరుగవుతున్న ఔషధీయ మొక్కలను పార్కులో వివిధచోట్ల ప్రదర్శిస్తారు. పార్కులో చిన్నారులను ఆకట్టుకునేందుకు ప్రత్యేక ఆకర్షణలు తీర్చిదిద్దుతున్నారు. పార్కు ఆవరణలో స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేస్తారు. నీటి అవసరాల కోసం పార్కులో ఓ చెరువు కూడా తవ్వించారు. దట్టమైన.. ఎత్తయిన చెట్లతో నిండి ఉన్న పార్కు ప్రాంతానికి తరచూ మయూరాలు వస్తుంటాయి. ఇందు కోసం పార్కులో ఎత్తయిన ప్రాంతంలో మయూరాలు కూర్చునేందుకు వైల్డ్ బార్‌లు ఏర్పాటు చేస్తున్నారు.

# పాల మాత్రలు వచ్చేశాయ్..



టీ చేసుకోవాలన్నా, కాఫీ చేసుకోవాలన్నా తప్పనిసరిగా పాలు కావాల్సిందే. లేదంటే కనీసం పాలపొడి ఉన్నా వాటితో పాలను తయారు చేసుకుని టీ, కాఫీ పెట్టుకోవచ్చు. కానీ వీటి అవసరం లేకుండా కేవలం ఓ మాత్రతో పాలు సిద్ధమైతే ఎలా ఉంటుంది? భలే ఐడియా కదూ...! బెర్లిన్ శాస్త్రవేత్తలు అచ్చంగా ఇలాంటి ఓ మాత్రనే అభివ ృద్ధి చేశారు. వేడి నీటిలో ఓ మాత్ర ఇలా వేయగానే ఆ నీళ్లన్నీ పాలలా మారిపోతాయట.

ఈ మాత్రలను భద్రపర్చుకోవడం కూడా ఏమంత కష్టం కాదని చెబుతున్నారు. ప్లాస్టిక్ డబ్బాల్లో లేదంటే కాగితం పొట్లాల్లో కూడా వీటిని నిల్వ చేసుకోవచ్చంటున్నారు. అయితే ఈ మాత్రలను రకరకాల ఫ్లేవర్లలో కూడా తయారు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, షుగర్ క్యూబ్స్‌లాగా ఉండే ఈ మాత్రలను ఎక్కడికైనా వెంట తీసుకెళ్లవచ్చని వీటిని అభివ ృద్ధి చేసిన జర్మనీలోని హాలే రిటెన్‌బర్గ్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. షుగర్ పూతతో ఉన్న మాత్రలు, షుగర్ లేకుండా ఉన్న మాత్రలను కూడా త్వరలోనే అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ప్రస్తుతం రెండు రకాల మాత్రలను రూపొందించామని, వీటిలో చక్కెర పాళ్లు ఉండడంతో షుగర్‌లెస్ ట్యాబ్లెట్ల తయారీపై ద ృష్టి సారించామని వెల్‌నర్ అనే శాస్త్రవేత్త తెలిపారు.

## కవి సమయం

### శ్రమయే దైవం

పల్లె, పేటలు మనవే...
ఏరు, దుక్కులు వనదే...
ఏమిరో... శ్రమించు నోళ్ళు;
పనులకు పోంద్రో...
కాడెద్దులుతోను
గరువును దున్ని
నాగలి పట్టి
సాలును పూసి
పారిన ఏరుకు గూడ
తారెలు తవ్వి తోవ
మీ చెమటే... జలము
మీ శ్రమయే... ఘనము
శ్రమతో కార్మిక-చలి చలి గున్న
శ్రమతో ధార్మిక-మండే యెండలు వున్న
ఎత్తిన బంగీ-దించిన బంగీ
ఓర్మితో శ్రమలే...
కార్ఖాన పనులే...
నలుదిక్కులులోను
నలుమూలలులోను,
శ్రమ పావనమే - కనిపిస్తుంది
ప్రపంచానికే-శ్రమయే మేలనిపిస్తుంది

...కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు
సెల్ నెం:9290839512

# పంచాంగం

మాసం : భాద్రపద; తిథి: సప్తమి రా.12.34;
విశాఖ రా.9.23; రా.వ.1.46ల 3.31

సోమవారం 28-08-2017

**మేషం** : బంధువులను కలుసుకుంటారు. స్త్రీలకు షాపింగ్‌లోనూ, వాహనం నడుపుతున్నపుడు ఏకాగ్రత ముఖ్యం. రావలసిన ధనం వసూలు విషయంలో శ్రమాధిక్యత, ప్రయాసలెదుర్కొంటారు. నూతన పరిచయాలు, వాతావరణం సంతృప్తి నిస్తాయి. **వృషభం** : బ్యాంకుల్లో మీ పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కో వలసి వస్తుంది. కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. రియల్ ఎస్టేట్ రంగాల వారికి నూతన వెంచర్లు కలిసివస్తాయి. ఇచ్చిపుచ్చుకునే వ్యవహారాలు, ఒప్పందాల్లో మెలకువ వహించండి. **మిథునం** :స్త్రీలకు, గృహ వాతావరణం, సంతానం వైఖరి వల్ల చికాకులు తప్పవు. కళాకారులకు, క్రీడాకారులకు మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. పలుకుబడి కలిగిన వ్యక్తుల పరిచయం వల్ల పనులు అనుకూలిస్తాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణం మంచిది కాదు. **కర్కాటకం** :విదేశీ వస్తువుల పట్ల ఆకర్షితులవుతారు. ప్రముఖులను కలుసు కుంటారు. బంధువుల రాకతో గృహంలో సందడి నెలకొంటుంది. మీ సంతానం ఉన్నతి కోసం కొత్తకొత్త పథకాలు రూపొందిస్తారు. స్త్రీలలో ఒత్తిడి, హడావుడి అధికమవుతాయి. **సింహం** : పోస్టల్, కొరియర్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం అధికమవుతుంది. నిరుద్యోగులకు సదావకాశాలు లభించిన సద్వినియోగం చేసుకోలేరు. ఉపాధ్యాయులకు పై అధికారుల నుంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. మీ కళత్ర మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. **కన్య** : కొంతమంది మీతో సన్నిహితంగా ఉంటూనే చాటుగా అపకారం తలపెట్టేందుకు యత్నిస్తారు. చిన్ననాటి మిత్రులను, ప్రియమైన వ్యక్తులను కలుసుకుంటారు. స్థిరాస్తిని కొనుగోలుచేయు యత్నాలు ఫలిస్తాయి. పనులు మొదట్లో మందగించినా క్రమేపీ పూర్తికాగలవు. కుటుంబీకులతో దైవ దర్శనాలు చేసుకోగలగుతారు. **తుల** : కాంట్రాక్టర్లకు కార్మికులతో సఖ్యత నెలకొంటుంది. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. భాగస్వామి మాటతీరు, కదలికలను గమనించడం ఎంతైనా మంచిది. **వృశ్చికం** : ఆర్థిక లావాదేవీలు, ఒప్పందాల్లో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది. వృత్తిపరంగా ఎదుర్కొంటున్న ఆటంకాలు క్రమంగా తొలగిపోగలవు. ఒక్కోసారి మీ జీవిత భాగస్వామి మనస్తత్వం అర్థం చేసుకోవడం కష్టమవుతుంది. సభలు, సమా వేశాలల్లో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. **ధనుస్సు** : ఫ్యాన్సీ, స్టేషనరీ, రసాయన, సుగంధ ద్రవ్య వ్యాపారులకు శుభదాయకం. ఒంటెత్తు పోకడ మంచిది కాదని గమనించండి. ఆకస్మిక ఫీజులు, బిల్లులు చెల్లిస్తారు. పట్టుదలతో శ్రమించి అనుకున్నది సాధిస్తారు. సోదరీ, సోదరులతో ఉల్లాసంగా గడుపుతారు. కుటుంబీకుల ఆరోగ్యంలో మెళకువ అవసరం. **మకరం** : ఆర్థిక కార్యకలాపాలు సానుకూలంగా సాగుతాయి. మీ సంతానం మొండివైఖరి వల్ల చికాకులు వంటివి ఎదుర్కొంటారు. ఫైనాన్స్ వ్యాపారస్తులకు ఖాతాదారుల నుంచి ఒత్తిడి పెరుగుతుంది. నిరుద్యోగులకు తాత్కాలిక అవకాశం లభిస్తుంది. పెద్దలతో కుటుంబ విషయాలు చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటారు. **కుంభం** :కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటిపైనే శ్రద్ధ వహించండి. నిరుద్యోగులకు రాత, మౌఖిక పరీక్షల్లో ఏకాగ్రత ముఖ్యం. కుటుంబ విషయాల్లో స్త్రీలకు పట్టుదల, పంతాలు మంచిది కాదు. ఉద్యోగస్తులకు హోదాతో పాటు బరువు బాధ్యతలు పెరుగుతాయి. ఉపాధ్యాయు లకు పని భారం అధికమవుతుంది. **మీనం** : గృహంలో మార్పులు, చేర్పులు అనుకూలమైన కాలం. బ్యాంకు డిపాజిట్లు, దీర్ఘ కాలిక పెట్టు బడులకు అనుకూలం. సోదరీ, సోదరుల మధ్య ఏకీభావం కుదరదు.

# గౌతమ బుద్ధుని చరిత్ర



క్రీస్తు పూర్వం 2556 సం॥లో శాక్యవంశం నందు శుద్ధోదన, మహామాయ పుణ్య దంపతులకు సిద్ధార్థుడు జన్మించినాడు. తన 29వ ఏట శాక్య రాజ్యానికి, కొలియ రాజ్యానికి మధ్య జలాల పంపకాలలో ఘర్షణ తలెత్తి యుద్ధంగా మారినప్పుడు ఆ యుద్ధాన్ని వ్యతిరేకించిన కారణంగా రాజ్యాన్ని, భార్య బిడ్డలని వదిలి వైశాఖి పౌర్ణమినాడు మహాభి నిష్క్రమణ చేయడం జరిగింది. మానవాళికి అసలు దుఃఖం ఎందుకు వస్తుంది.

అని శోధించే భాగంలో అనేక గురువలని కలిసినా సమాధానం లభించక స్వయంగా తెలిసికొనుటకు బుద్ధగయ(పాట్నా) నందు 49రోజులు తనలో తాను శోధించుకుని (ధ్యానం ద్వారా) ప్రకృతి ధర్మాన్ని (అనిత్యత) పనులకు మూలమైన మనసుని ఆవిష్కరించడం జరిగింది.

అదేవిధంగా వైశాఖ పౌర్ణమి రోజున జ్ఞానోదయమైన సిద్ధార్థుడు బుద్ధుడైనాడు.

దుఃఖానికి కారణం మితిమీరిన చెడు కోరికలు, అత్యాశ, కోపం, ద్వేషం, చెడు వ్యామోహం (ప్రియులతో వియోగం, అప్రియులతో సహవాసం, పేదరికం, అసంతృప్తి, విచారాలు, నిరాశ మొ॥నవి) అని పేర్కొన్నారు.

ఆ కాలంలో దేవుడు, ఆత్మ, స్వర్గం, నరకం, యజ్ఞాలు, జంతుబలులు, మూఢనమ్మకాలు, కర్మకాండలు, పిండదానాలు, కులాల బానిసత్వంతో అంతటా అజ్ఞానంతో కూడిన అంధకారం ఆవరించి ఉన్నది.

మనిషి ఆత్మ, పరమాత్మలను నమ్మడానికి కారణం తనలోని చెడు కోరకలను సమర్థించుకోవడానికి వీటిన్నంటినీ రూపుమాపి గౌతమబుద్ధుడు తన ధర్మంలో మనిషి, మనసు, నీతి, సమత, స్వేచ్ఛ, సోదరభావం, ప్రజ్ఞ, కరుణ, శీలం, మైత్రి, స్వచ్ఛత, ప్రతీది అశాశ్వతం, ధనాపేక్ష లేకుండా కార్యాకారణ సిద్ధాంతం, నిర్మాణంతో విశ్వాన్ని వెలుగుతో నింపడం జరిగింది.

అనగా ఇంద్రియాలను అదుపుచేసి తన మనసుని జయించినప్పుడే అతను ప్రపంచ విజేత అని చెప్పడం జరిగింది.

ప్రతి మనిషికి కోపం, ద్వేషం, చెడు వ్యామోహాలను జయించినప్పుడే ముక్తి అని ఆ మార్గాన్ని అష్టాంగమార్గం (లేదా) మధ్యమ మార్గం అంటారు.

## సంకీర్తన

అందులో 1)సరైన చూపు 2)సరైన ఆశయం 3)సరైన చర్యలు 4)సరైన వాక్కు 5)సరైన సంపాద 6)సరైన కృషి 7)సరైన ధ్యానం (కుశల బుద్ధి)లను పొందుపరచడం జరిగింది. పై వాటిని ఆచరిస్తే మనిషిలో చెడు కోరికలు, కోపం, ద్వేషం, వ్యామోహం తొలగిపోతాయి.

అదేవిధంగా మోక్షానికి శరీరాన్ని ఉపవాసాలతో పీడించడం, విపరీత సుఖభోగాలు అనుభవించడం తప్పు అని మనసులోని భ్రమలను తొలగించి తనను తాను అదుపుచేయడం ద్వారానే ప్రతి మనిషికి శాంతి, వాస్తవ దృష్టి ముక్తి, జ్ఞానాన్ని పొందినప్పుడు నిర్మాణ మార్గం లభిస్తుంది. ఈ విధంగా మనిషికి, వ్యవస్థకి వ్యక్తి సుఖం, సమిష్టి సుఖం లభింపచేసేదే అసలైన ధర్మం ని మనకు గౌతమబుద్ధుడు వివరించడం జరిగింది.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# బొజ్జగణపయ్య ఘనమైన పూజలు వాడవాడల్లో లంబోధరుడి నామస్మరణ

ఖమ్మం : వినాయక చవితి ఉత్సవాలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా ప్రారంభమయ్యాయి. వాడ వాడలా గణపతి విగ్రహాలను ఏర్పాటుచేసి గత రెండు రోజులుగా పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. స్తంభాద్రి ఉత్సవ కమిటీ, వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలు చేసిన ప్రచారం, మట్టి విగ్రహాల పంపిణీ సత్ఫలితాలు ఇచ్చాయి. పలు ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన విగ్రహాలను తిలకించేందుకు భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. గాంధీచౌక్ శ్రీవిజయగణపతి ఆలయం 23వ బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వినాయక చవితి వేడుకల్లో పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. మమత వైద్య కళాశాల ఆవరణలో నిర్వహించిన వేడుకల్లో ఖమ్మం శాసనసభ్యుడు పువ్వాడ అజయ్‌కుమార్ దంపతులు పాల్గొన్నారు. అనంతరం పలు డివిజన్లలో ఏర్పాటుచేసిన వినాయక ప్రతిమలను సందర్శించి పూజలు నిర్వహించారు. బ్యాంకు కాలనీలో ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ దంపతులు పాల్గొన్నారు. 46వ డివిజన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ జి.కృష్ణ, కార్పొరేటర్ కె.లక్ష్మీ దంపతులు, జమ్మిబండపై నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కె.కృష్ణ పాల్గొని పూజలు నిర్వహించారు. మామిళ్లగూడెంలో మట్టి విగ్రహం వద్ద నిర్వహించిన పూజల్లో స్తంభాద్రి ఉత్సవ సమితి సభ్యులు వినోద్‌లాహోటీ, జైపాల్‌రెడ్డి, నారాయణరావు, ప్రసన్నకృష్ణ, సుబ్రహ్మణ్యం, నారాయణరావు, గోపాల్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# దసరా కానుకగా మహిళలకు బతుకమ్మ చీరలు



గద్వాలపట్టణం : దసరా పండుగ కానుకగా నిరుపేద మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్.పి.సింగ్ తెలిపారు. వీడియోకాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్‌తో మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండి ఉండి, తెల్లరేషన్‌కార్డులో పేరు నమోదు ఉన్న మహిళలకు ఉచితంగా ఈ చీరలను పంపిణీ చేయాలన్నారు. సెప్టెంబర్ 15 వరకు అన్ని జిల్లాల గోదాములకు ఈ చీరలను పంపిణీ చేస్తామని అనుబంధ గ్రామాలకు 17వ తేది వరకు చేరేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. 18, 19, 20వ తేదిలలో చీరల పంపిణీ పూర్తి చేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ రజత్‌కుమార్‌సైనీ మాట్లాడుతూ తమ జిల్లాలో 1,51,905 తెల్లరేషన్ గల కుటుంబాలు ఉన్నాయని, అందులో 18 సంవత్సరాలు నండిన మహిళలు 1,85,328 మందిని గుర్తించడం జరిగిందన్నారు. ఈ చీరల పంపిణీ చౌకధర దుకాణాల ద్వారా కాకుండా ప్రభుత్వ ఉద్యోగులు, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవోలు దగ్గరుండి పంపిణీ చేపట్టాలన్నారు. సమావేశంలో డీఆర్వో వేణుగోపాల్, ఆర్డీవో స్వర్ణలత, డీఎస్‌వో చంద్రశేఖర్‌రెడ్డి, చేనేత జౌళిశాఖ ఏడి జహీరుద్దీన్ పాల్గొన్నారు.

## వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

నల్గొండ : న్యాయవాదుల్లో వృత్తి నైపుణ్యం పెంపొందించేందుకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ కృషి చేస్తోందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ డి.తిరుమలరావు అన్నారు. సంస్థ అద్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు రోజుల శిక్షణ శిబిరాన్ని న్యాయమూర్తి నల్గొండలో ప్రారంబించారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఉచిత న్యాయ సహాయం అందిస్తోందని.. అందులో భాగంగా న్యాయవాదులను నియమించి వారికి చట్టాలపై శిక్షణ ఇస్తున్నామన్నారు. ప్రత్యేక అదనపు జిల్లా జడ్జి విందేశ్వరి మాట్లాడుతూ న్యాయవాది నిత్య విద్యార్థి అని వ్యాఖ్యానించారు. వస్తున్న మార్పులకు అనుగుణంగా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ తరపున శిక్షకులు ఎస్.నంద, జి.నారాయణ న్యాయవాదులకు వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. సంస్థ కార్యదర్శి జడ్జి కె.ప్రభాకరరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితేనే విజయం

### నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ శ్రీధర్



బిజినేపల్లి : విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితేనే విజయం సాధిస్తారని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ ఇ.శ్రీధర్ అన్నారు. శనివారం బిజినేపల్లి మండలం వట్టెం జవహర్ నవోదయ విద్యాలయంలో హైదరాబాద్ రీజియన్ స్థాయి నవోదయ విద్యాలయాల విద్యార్థుల తైక్వాండో పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను కలెక్టర్ శ్రీధర్ క్రీడాజ్యోతిని వెలిగించి ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చిన్ననాటి నుంచే పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని, పోటీతత్వంతోనే ఉద్యోగ, ఉపాధి రంగాల్లో తమ స్థానాన్ని సుస్థిరం చేసుకోవచ్చన్నారు. తరగతి గది విజ్ఞానాన్ని ఇస్తే.. మైదానం శారీరక దారుఢ్యం, మానసికోల్లాసం, ఆరోగ్యాన్ని అందిస్తుందన్నారు. ఈ విషయాన్ని విద్యార్థులు గమనించి చదువుతోపాటు క్రీడలపై దృష్టిసారించి ఆటలపై సాధన చేయాలన్నారు. పాఠశాలల్లోని ఉపాధ్యాయులు విద్యార్థులకు కేవలం పాఠాలను బోధించడమే కాకుండా ఆటలవల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ ప్రతిరోజూ కొంత సమయం క్రీడాలు ఆడేలా ప్రోత్సహించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకొన్నాయి. విద్యార్థుల కవాతు, సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించిన కలెక్టర్ విద్యార్థులను అభినందించారు. పోటీల్లో రాష్ట్రంలోని మహబూబ్‌నగర్, వరంగల్, రంగారెడ్డి, ఇతర రాష్ట్రాలకు చెందిన పెద్దాపూరం, బెంగళూరు గ్రామీణ, ధర్వాడ, యానాం, చిక్కభల్లాపూర్ తదితర నవోదయ విద్యాలయాల విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, డీఏవో బైరెడ్డి సింగారెడ్డి, డీఎంహెచ్‌వో డా.సుధాకర్‌లాల్, ఎంపీపీ రాములు, సర్పంచి అంజనమ్మ, తహశీల్దార్ రవీంద్ర, ఎంపీడీవో హరనాథ్, వట్టెం నవోదయ విద్యాలయం ప్రధానాచార్యులు కె.వి.నాగరాజ్‌కుమార్, ఉప ప్రధానాచార్యులు అజీజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# హరితహారంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారు

## మంత్రి జోగు రామన్న



ఎదులాపురం : ఈసారి హరితహారంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారని మంత్రి జోగు రామన్న పేర్కొన్నారు. రిమ్స్ వైద్య కళాశాల వసతి గృహాల ఆవరణలో ఏర్పాటు చేసిన సుశృత పండ్ల మొక్కల ఉద్యాన వనంలో హరితహారంలో భాగంగా మొక్కలను నాటారు. ఆయన మాట్లాడుతూ హరితహారం కార్యక్రమం గురించి ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కలిగిందన్నారు. మూడో విడత హరితహారంలో ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 24 కోట్ల మొక్కలను నాటామని, అటవీ ఖాళీ స్థలాల్లో 40 కోట్లు నాటడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆ ప్రాంతాల్లో ఇప్పటికే సీడ్ బాల్స్ వేసినట్లు తెలిపారు. అడవులు అభివృద్ధికి 2వేల ఉద్యోగాలు భర్తీ చేయనున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త పాలనాధికారి కృష్ణారెడ్డి, ఆండీఓ సూర్యనారాయణ, రిమ్స్ సంచాలకుడు అశోక్, పలువురు వైద్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

మండలంలోని గిమ్మ పంచాయతీ పరిధిలోని హత్తిఘాట్ గ్రామంలో నిర్మిస్తున్న పంపుహౌజ్, సబ్‌స్టేషన్ పనులను వేగవంతం చేయాలని మంత్రి జోగు రామన్న అన్నారు. పెన్‌గంగ నది సమీపంలో కొనసాగుతున్న నిర్మాణ పనులను శుక్రవారం మంత్రి పరిశీలించారు. పని తీరును అధికారులను, స్థానిక నాయకులను అడిగి తెలుసుకున్నారు. మంత్రి మాట్లాడుతూ నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల పురోగతిపై నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్షించారు. జనవరి వరకు పనులు పూర్తయ్యే విధంగా చూడాలని సూచించారు. అనంతరం కోర్ట గ్రామంలో మాజీ సర్పంచి అశోక్, గూడలో మాజీ ఎంపీటీసీ సభ్యురాలు గంగమ్మ అత్త మృతి చెందడంతో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట పెన్‌గంగ నీటిపారుదల శాఖ ఈఈ రమణారెడ్డి, తెరాస రాష్ట్ర కార్యదర్శి బాలూరి గోవర్ధన్‌రెడ్డి, తెరాస మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మద్దుల వూషన్న, ఐటీడీఏ డైరెక్టర్ పెందూర్ దేవన్న, ఏఎంసీ మాజీ ఛైర్మన్ తల్లెల చంద్రయ్య, నాయకులు జోగు ప్రేమేందర్, తోట రమేశ్, మార్చెట్టి గోవర్ధన్ తదితరులు ఉన్నారు.

# నాణ్యత ఉంటే వినియోగదారులు ఆదరిస్తారు: ఎమ్మెల్యే

నీలగిరి : వస్తువుల్లో నాణ్యత ఉంటే వినియోగదారులు ఆదరిస్తారని ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఆర్‌ఆర్ అసోసియేట్స్ నిర్వాహకులు ఏర్పాటు చేసిన ఎల్‌జీ షోరూంను జిల్లా కేంద్రంలో ప్రారంభించారు. ప్రతి వస్తువుపై బీమా కల్పించి వినియోగదారులకు భరోసా కల్పించారని చెప్పారు. సంస్థ నిర్వాహకుడు రామారావు మాట్లాడుతూ జిల్లా ప్రజలకు నీటిని శుద్ధి చేసుకోవడానికి అవసరం ఉన్న శుద్ధి యంత్రాలను విక్రయిస్తున్నామని చెప్పారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డుపల్లి లక్ష్మి, సంస్థ రీజనల్ వ్యాపార పరిశీలకులు గిరీషం గోపి, బ్రాంచి మేనేజర్ కొమ్మినేని జీవన్, కనగల్ జడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాస్, బొడ్డుపల్లి శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విత్తనోత్పత్తి విధానాన్ని అలవర్చుకోవాలి

కందకుర్తి : విత్తనోత్పత్తి విధానాన్ని అలవర్చుకొని రైతులు పెట్టుబడుల భారాన్ని తగ్గించుకోవాలని నిజామాబాద్ ఏరువాక కేంద్రం సమన్వయకర్త డా.నవీన్‌కుమార్ తెలిపారు.

వ్యవసాయాధి కారులు సిద్ధిరామేశ్వర్, రవీందర్, సౌమ్య, పల్లవితో కలిసి మండలంలోని కందకుర్తి గ్రామంలో సోయాబీన్, పత్తి పంటల విత్తనోత్పత్తి, చీడపీడలు, తెగుళ్ల నివారణ చర్యలపై ప్రొజెక్టర్ ద్వారా రైతులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు సోయాబీన్ పంట సాగు చేసే సమయంలో పంటకు చీడపీడలు ఆశించకుండా సస్యరక్షణ చర్యలు చేపట్టి విత్తనోత్పత్తి విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు.

సోయా పంటకు సోకిన పొగాకు లద్దెపురుగు నివారణకు ఫ్లూబెండమైడ్, ఎండాస్టీకార్గ్ మందులను లీటరు నీటిలో ఒక మిల్లీలీటర్ చొప్పున కలిపి ఎకరానికి 200 లీటర్ల మందు పిచికారి చేసుకోవాలని సూచించారు.

పత్తిపంటకు పచ్చదోమ సోకితే డైనోసైడ్ అనే మందును లీటర్ నీటిలో 1.5 మిల్లీలీటర్ల చొప్పున కలిపి 200 లీటర్ల నీటిని పిచికారి చేయాలని సూచించారు.

# ఆల్మట్టి నుంచి నీటిని విడుదల చేయాలి

## నాగార్జున సాగర్‌లో సీపీఎం ఆందోళన



మిర్యాలగూడ : కృష్ణానది ఎగువనున్న ఆల్మట్టి జలాశయం నుంచి శ్రీశైలం, సాగర్ ప్రాజెక్టులకు నీటిని విడుదల చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కృష్ణానది ఎగువనున్న కర్నాటక, మహారాష్ట్రల్లో అక్రమ ప్రాజెక్టులు నిర్మించి అడ్డగోలుగా నీటిని మళ్లిస్తున్నారన్నారు. దీంతో దిగువనున్న తెలంగాణ, ఏపీ రాష్ట్రాల ప్రజలు తీవ్ర తాగునీటి ఎద్దడికి గురికావల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దిగువ రాష్ట్రాల నీటి అవసరాలను కృష్ణాబోర్డుకు తెలిపి, దామాషా పద్ధతిలో నీటి వాటా సాధించడంలో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఘోరంగా విఫలమయ్యారన్నారు. అక్రమంగా ప్రాజెక్టుల ఎత్తుపెంచి నీటిమళ్లింపు వల్ల రాష్ట్రంలోని మహబూబ్‌నగర్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాలతోపాటు జంట నగరాలకు తాగునీరు కూడా దక్కే పరిస్థితి లేదన్నారు. మూడేళ్లుగా ఏర్పడిన నీటి ఎద్దడే ఇందుకు నిదర్శనమన్నారు. ఆల్మట్టి నుంచి నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 28న నాగార్జున సాగర్‌లో ఆయకట్టు రైతాంగం, ప్రజలతో కలిసి ఆందోళన చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు డబ్బికార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, జగదీష్‌చంద్ర, చంద్రశేఖర్, గౌతంరెడ్డి, మహ్మద్‌బిన్‌సయీద్ తదితరులు పాల్గొన్నారు.

## భగీరథాన్ని పరుగులు పెట్టించాలి

నిజామాబాద్ : వచ్చే కొత్త సంవత్సరం నాటికి మిషన్ భగీరథ పనులు పూర్తిచేసి అన్ని గ్రామాలు, పట్టణాలకు మంచినీరు అందించాలని మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అధికారును ఆదేశించారు. హైదరాబాద్‌లో క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో ఆవాస ప్రాంతాల అవసరాలకు తగినంత సామర్థ్యంతో కూడిన ఉపరిల నీటి ట్యాంకులు నిర్మించాలని, అవసరమైన ట్యాంకులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు.

# గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించాలి



హుస్నాబాద్ : గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించాలని పీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. అక్కన్నపేటలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికలకు ముందు గిరిజనులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరుతూ వచ్చే నెల మెదటి వారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ ఇవ్వకపోతే మొదట చలో సిద్దిపేట కార్యక్రమం చేపడతామన్నారు. ముందుగా రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలన్నారు. ఆవిర్భావం నాటికి రాష్ట్ర ప్రభుత్వం వద్ద మిగులు బడ్జెట్ ఉందని, అప్పుడు అప్పులు రూ.60 వేల కోట్లు ఉండగా సరైన ప్రణాళికలు లేకపోవడంతో తాజాగా రూ.1.20 లక్షల కోట్లకు పెరిగాయన్నారు. ఈ అప్పులు దేనికి ఖర్చు పెట్టారో వెల్లడించాలన్నారు. కమీషన్ల కోసమే మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పనులు చేపట్టారన్నారు. 2014కు ముందు ప్రాజెక్టుల ఆయకట్టు ఎంత ఉంది. ప్రాజెక్టుల రీడిజైనింగు, కొత్త ప్రాజెక్టుల నిర్మాణంతో ఎంత ఆయకట్టు పెరిగిందో చెప్పాలన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పనులకే శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తున్నారన్నారు. ప్రతిరోజూ గత ప్రభుత్వం, ప్రతి పక్షాలను తిట్టడం తప్ప చేసిందేమీ లేదన్నారు. సీఎం కేసీఆర్‌తో పాటు మంత్రులంతా గత ప్రభుత్వాల్లో పనిచేసిన వారే అనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. చాలా చోట్ల రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణం ప్రారంభం కాలేదన్నారు. సీఎం హోదాలో ప్రకటించిన బంజారా భవన్, యాదవ, క్రిస్టియన్, బ్రాహ్మణ, కేరళ భవన్ నిర్మాణాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. తాత్కాలిక ప్రకటనలతో ఆయా వర్గాల ప్రజలకు ఉపశమనం కల్గించడం తప్ప చేసిందేమీ లేదన్నారు. ప్రభుత్వం ఏర్పడి 3 ఏళ్లు గడుస్తున్నా ఆర్టీసీ, హైకోర్టు వర్గీకరణ చేయలేదన్నారు. అంతకుముందు హుస్నాబాద్, గాంధీనగర్, అక్కన్నపేట గ్రామాల్లో పలువురిని పరామర్శించారు.

సమావేశంలో సింగిల్ విండో అధ్యక్షుడు బొలిశెట్టి శివయ్య, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, డీసీసీ అధికార ప్రతినిధి కేడం లింగమూర్తి, కార్యదర్శులు చిత్తారి రవీందర్, కోమటి సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజీవరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాసర్ల అశోక్‌బాబు పాల్గొన్నారు.

# గ్రానైట్‌పై జీఎస్టీ తగ్గించాలని నిరవధిక నిరాహార దీక్షలు



ఖమ్మం : కేంద్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిన జీఎస్టీ (వస్తువులు, సేవల పన్ను) విధానంలో గ్రానైట్ పరిశ్రమపై 28 శాతం పన్ను విధించటాన్ని నిరసిస్తూ ఖమ్మంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా చౌక్‌లో గ్రానైట్ పరిశ్రమల యజమానులు నిరవధిక నిరాహార దీక్షలు చేపట్టారు. గత మూడు నెలలుగా జీఎస్టీ పన్ను 5 శాతంకు పరిమితం చేయాలని కేంద్ర ప్రభుత్వానికి, కేంద్ర ఆర్థిక మంత్రికి అనేక మార్లు విజ్ఞప్తులు చేసినా ఏమాత్రం పట్టించుకోనందున పరిశ్రమను పరిరక్షించుకునేందుకు నిరవధిక నిరాహార దీక్ష చేపడుతున్నట్లు గ్రానైట్ పరిశ్రమల యజమానుల సంఘం ప్రతినిధులు ప్రకటించారు. కలెక్టరేట్ ఎదుట ధర్నాచౌక్‌లో పరిశ్రమల యజమానులు 13 మంది రిలేనిరాహార దీక్షలు చేపట్టారు. సాయంత్రం 5 గంటలకు దీక్ష శిబిరాన్ని నిరవధిక నిరాహార దీక్ష శిబిరంగా మార్చుతున్నట్లు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తాళ్లూరి మధుసూధన్‌రావు, వేముల రవికుమార్ వెల్లడించారు. ఉదయం నుంచి రిలే నిరాహార దీక్షల్లో పాల్గొన్న వారికి సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం నిమ్మరసం అందించి విరమింపజేశారు.

పారా నాగేశ్వరరావు, వేముల రవికుమార్, బాలాజీ ప్రసాద్, పాటిబండ్ల యుగంధర్, తమ్మినేని వెంకట్రావు, జొన్నలగడ్డ రవికుమార్, నజీర్, అశోక్ కఠారి, కనకమేడల సత్యనారాయణ నిరవధిక నిరాహార దీక్షలో కూర్చున్నారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం వారికి పూల మాలలు వేసి దీక్షకు మద్దతు తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం విధించిన జీఎస్టీ పన్ను 28 శాతం నుంచి 5 శాతానికి తగ్గించే వరకు పోరాటం కొనసాగిస్తామని గ్రానైట్ పరిశ్రమల యజమానుల సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి మధుసూధన్‌రావు తెలిపారు. దీక్ష శిబిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిన్నతరహాకు చెందిన గ్రానైట్ పరిశ్రమపై గతంలో 2 శాతం ఉండే పన్ను కేంద్ర ప్రభుత్వం జీఎస్టీలో 28 శాతంకు పెంచటం వల్ల పరిశ్రమ మూతపడే పరిస్థితి ఏర్పడిందన్నారు.

బ్యాంకులకు ప్రతి నెల చెల్లించాల్సిన వాయిదాలు, వడ్డీలు కట్టలేని దుస్థితిలో చాలా యజమానులు ఉన్నారన్నారు. హైదరాబాద్‌లో సెప్టెంబర్ 9వ తేదీన జీఎస్టీ మండలి సమావేశం జరుగుతుందని ఆరోజు నాటికి గ్రానైట్ పరిశ్రమల యజమానుల డిమాండ్‌ను మండలిలో చర్చించేందుకు ఒత్తిడి తెచ్చేందుకు ఆందోళన చేపట్టినట్లు వివరించారు.

# కొవ్వు కరిగించే జీలకర్ర




ప్రతీరోజూ మనం వండుకునే పప్పు లేదా ఇతర కాయగూర వంటల్లో జీలకర్రను కలుపుతాం. కేవలం ఫ్లేవర్ కోసమే దీనిని కలుపుతారని చాలా మంది అనుకుంటారు. కాని దీని వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలిస్తే ఆశ్చర్యం కలగడం ఖాయం. ముఖ్యంగా బరువు తగ్గించడంలో జీలకర్ర గణనీయమైన పాత్ర పోషిస్తుందట.

శరీరంలో కొవ్వు శాతాన్ని తగ్గించి, చెడు కొలెస్ట్రాల్‌ను నియంత్రించ గల సత్తా జీలకర్రకు ఉందట. జీలకర్రలో థైమోల్ అనే రసాయనంతోపాటు ఉండే కొన్ని ముఖ్యమైన ఆయిల్స్ శరీరంలో ఉండే కొవ్వును తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తాయట. అలాగే జీర్ణప్రక్రియను సులభతరం చేస్తాయట.

ఒక గ్లాస్ నీటికి ఒక టీ స్పూన్ జీలకర్ర కలిపి వేడి చేయాలి. ఆ నీరు బ్రౌన్ కలర్‌లోకి మారిన తర్వాత దాన్ని తిరిగి చల్లబర్చి తాగాలి. ఇలా రోజుకు మూడు సార్లు తాగితే డైజేషన్ సులభంగా అవుతుంది. అంతేకాకుండా బరువు తగ్గడం కూడా సులభమవుతుంది.

ఉదయాన్నే తాగే కాఫీలో ఓ స్పూను బట్టర్ (వెన్న)కలుపుకుని తాగితే బరువు తగ్గడానికి అవకాశం ఉంది అంటున్నారు పరిశోధకులు. వెన్న తింటే లావెక్కుతారు కదా? అన్న అనుమానాన్ని వారు కొట్టిపారేస్తున్నారు. కాఫీలో వెన్న కలుపుకుని తాగడం వల్ల ఎక్కువ సేపు కడుపు నిండుగా ఉంటుందనీ, కనీసం మరోసారి కాఫీ తాగాలనే కోరిక కూడా కలగదనీ వారు చెబుతున్నారు. దీని వల్ల అదనపు క్యాలరీల బెడద తగ్గుతుందని కూడా వారు స్పష్టం చేస్తున్నారు.

## బరువు తగ్గించే బట్టర్ కాఫీ



ఇదే విషయంపై కొంత మంది ఊబకాయుల మీద వారు పరిశోధనలు నిర్వహించారు. సుమారు వంద మందిని రెండు గ్రూపులుగా విభజించి ఒక గ్రూపు వారికి వెన్న కలిపిన కాఫీని, మరొకరికి మామూలు కాఫీని ఇచ్చారు. కొన్ని నెలల అనంతరం రెండు గ్రూపుల బరువును పరిశీలించగా వెన్నకాఫీ తాగిన వారి బరువులో స్వల్ప మార్పు కనిపించగా, మామూలు కాఫీ తాగిన వారు కొద్దిగా బరువు పెరగడాన్ని వారు గుర్తించారు. వెన్న కాఫీ తాగిన వారిలో ఆహారం తీసుకోవాలన్న కోరిక కలగకపోవడం, గతం కన్నా వారి మెదడు చురుకుగా పనిచేయడాన్ని వారు కనుగొన్నారు. వెన్న కాఫీలో చక్కెరకు బదులుగా వెన్న కలుపుకోవాలనీ, అది కూడా వెన్న కలిపిన వెంటనే కాఫీ తాగేయాలనీ, నెయ్యి పైకి తేలేంత వరకూ ఆగకూడదనీ వారు సూచిస్తున్నారు.

## హాయిగా నిదురపో...

నిద్ర మనలోని చికాకులన్నింటినీ తరిమేసే అద్భుత ఔషధం. కానీ కొందరు నిద్రలేమితో సతమతమవుతుంటారు. సాధారణంగా ప్రతీవ్యక్తికీ ఆరునుండి ఎనిమిది గంటల నిద్ర అవసరం. అయితే స్త్రీలకు మరోగంట అదనంగా నిద్ర అవసరం. ఇది పరిశోధనల్లో తేలిన అంశం. ఆడవారికి శ్రమతో పాటు ఆందోళనా అధికంగానే ఉంటుంది. కాబట్టి కాస్త ఎక్కువ నిద్రే అవసరం. వీరు నిద్రపోయే సమయంలో కనీసం పదిహేను నిమిషాలు తగ్గినా తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కోవాల్సివస్తుంది. అదే గంటల తరబడి నిద్రని వాయిదా వేస్తూ పోతే ఒత్తిడి ఎక్కువవుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

నిద్రలేమితో బాధపడేవారు కొన్ని చిట్కాలను పాటిస్తే నిద్రరాకపోవడమన్న సమస్య ఉండదు. నిద్రలేమి వల్ల ఊబకాయం వచ్చే అవకాశాలు ఉంటాయి. పడుకునే సమయంలో కాఫీ, టీ సేవించ కూడదు. ఒకసారి టీ తాగితే దాని ప్రభావం మూడు గంటల వరకు ఉంటుంది. వాటిలో ఉండే కొన్ని రకాల పదార్థాలు సరైన నిద్రకు భంగం కలిగిస్తాయి.

మధ్యాహ్నం నిద్రపోవడం మానివేయాలి. ఈ నిద్ర రాత్రిపూట నిద్రని దెబ్బతీస్తుంది.

ప్రతిరోజు క్రమం తప్పకుండా కొన్ని ఆరోగ్యసూత్రాలను పాటిస్తే సక్రమమైన నిద్ర ఉంటుంది.ముఖ్యంగా ఎక్సర్‌సైజ్ చేయడం, క్రమం తప్పకుండా యోగా చేస్తే శరీరం ఫిట్‌గా ఉండటమే కాకుండా సుఖంగా నిద్రపోవడానికి కూడా సహాయం చేస్తుంది.


భోజనం చేసిన వెంటనే నిద్రపోవడం సరైన పద్ధతి కాదు. దానివల్ల తిన్న ఆహారం జీర్ణం కాకపోవడం, నిద్రలేమి వంటి సమస్యలు తలెత్తుతాయి. కనుక భోజనం చేసిన తర్వాత కొంతసమయం నడవడం వంటివి చేస్తే ఆరోగ్యానికి మంచిది.

భోజనవేళలను సరిగా పాటించాలి. లేకపోతే దీనివల్ల ఆజీర్ణం వంటి సమస్యలు తలెత్తి నిద్రమీద దాని ప్రభావం చూపుతుంది. అందుకే సమయానుకూలంగా భోజనం చేయడం ద్వారా నిద్రలేమిని కొంత వరకు అరికట్టవచ్చు.

ఆడవారు ఇంటి పనులు చేసి ఎక్కువగా అలసిపోతుంటారు. ఇటువంటి వారు బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలి.దానివల్ల వారికి మంచి నిద్ర పడుతుంది.




## ఏయే సమయాల్లో మన శరీరంలో ఏమేం జరుగుతుందో తెలుసా...?!!



మనం అనేక రకాల పనులను నిత్యం టైం ప్రకారం చేస్తుంటాం. అయితే మనం ఏ పని చేసినా దానికి ఒక టైమంటూ ఉంటుంది. కానీ మన శరీరం కూడా ఒక నిర్దిష్టమైన సమయాన్ని పాటిస్తుందని మీకు తెలుసా? అవును, మీరు విన్నది నిజమే. మన శరీరం కూడా తనలో జరిగే జీవక్రియలకు ఒక్కో సమయాన్ని కేటాయిస్తుంది. ఆ సమయంలో ఆయా అవయవాలు యాక్టివ్‌గా పనిచేస్తాయి. దీనివల్ల మనం ఆరోగ్యంగా ఉంటాము. అయితే మన శరీర అవయవాలు యాక్టివ్‌గా ఉన్న సమయంలో వాటికి విరుద్ధంగా మనం చేసే కొన్ని పనుల వల్ల ఆయా భాగాలపై ఒత్తిడి పెరిగి మనకు అనారోగ్యం కలుగుతుంది.

- ఉదయం 5 నుంచి 7 గంటల మధ్య సమయంలో పెద్ద పేగు యాక్టివ్‌గా ఉంటుంది. శరీరంలోని వ్యర్థాలను బయటకి పంపే పనిలో అది మునిగి ఉంటుంది. కాబట్టి ఈ సమయంలో మనం ఎంత వీలైతే అంత ఎక్కువగా నీటిని తాగాలి. వాకింగ్, రన్నింగ్ వంటి వ్యాయామాలు చేయాలి. కాఫీ, టీ వంటివి అస్సలు తాగకూడదు.

- ఉదయం 7 నుంచి 9 మధ్య ప్రోటీన్లు, తక్కువ పిండి పదార్థాలు కలిగిన ఆహారం, ఆరోగ్యకరమైన కొవ్వులు కలిగిన ఆహారాన్ని, పండ్లను ఈ సమయంలో బ్రేక్‌ఫాస్ట్‌గా తీసుకోవాలి. దీనివల్ల మన శరీరానికి కావల్సిన పోషకాలు ఎక్కువగా ఉదయమే అందుతాయి.

- ఉదయం 9 నుంచి 11 మధ్య సమయంలో మన శరీరంలోని ప్లీహం ఉత్తేజంగా ఉంటుంది. అది మన శరరీంలో జరిగే జీవక్రియలను గాడిలో పెడుతుంది. ఉదయం మనం తిన్న ఆహారం నుంచి పోషకాలను శరీరం గ్రహించేలా చేస్తుంది.

- ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట మధ్య సమయంలో మన గుండె ఉత్తేజంగా పనిచేస్తుంది. శరీర భాగాలకు రక్తం బాగా సరఫరా అయ్యేలా చూస్తుంది. దీని వల్ల శరీర కణాలకు శక్తి అందుతుంది.

- మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల సమయంలో చిన్నపేగులు అలర్ట్‌గా ఉండి బాగా పనిచేస్తాయి. మనం తిన్న బ్రేక్‌ఫాస్ట్, లంచ్‌ల జీర?ప్రక్రియను ముగిస్తుంటాయి.

- మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల సమయంలో మన మూత్రాశయం యాక్టివ్‌గా పనిచేస్తుంది. శరీరంలోని వ్యర్థాలను బయటకి పంపే పనిలో ఉంటుంది. ఈ సమయంలో నీరు ఎక్కువగా తాగాలి.

- సాయంత్రం 5 నుంచి రాత్రి 7 గంటల సమయంలో మన కిడ్నీలు బాగా చురుగ్గా పనిచేస్తాయి. రక్తాన్ని వడబోయడం, వ్యర్థాలను మూత్రాశయానికి పంపడం వంటి కార్యక్రమాలను చేస్తాయి.

- రాత్రి 7 నుంచి 9 గంటల మధ్య సమయంలో పెరికార్డియం ఉత్తేజంగా ఉంటుంది. ఈ టైంలో రాత్రి భోజనాన్ని కచ్చితంగా ముగించాలి. మెదడు, ప్రత్యుత్పత్తి అవయవాలను పెరికార్డియం ఈ సమయంలో యాక్టివేట్ చేస్తుంది.


- రాత్రి 9 తర్వాత నుంచి 11 గంటల మధ్య సమయంలో భోజనం అస్సలు చేయకూడదు. థైరాయిడ్, అడ్రినల్ గ్రంథులు ఇప్పుడు బాగా పనిచేస్తాయి. ఇవి శరీర మెటబాలిజం ప్రక్రియను చురుగ్గా సాగేలా చేస్తాయి. శరీర ఉష్?గ్రతను క్రమబద్ధీకరిస్తాయి. కణాలకు శక్తి అందేలా చూస్తాయి.

- రాత్రి 11 నుంచి 1 గంట మధ్య సమయంలో మూత్రాశయం యాక్టివ్‌గా ఉంటుంది. గాల్ స్టోన్స్ వంటివి ఉన్నవారికి ఈ సమయంలో సాధారణంగా నొప్పి వస్తుంటుంది.

- రాత్రి 1 నుంచి ఉదయం 3 మధ్య సమయంలో కాలేయం చురుగ్గా ఉంటుంది. అప్పుడు మేల్కొని ఉంటే లివర్ పనితనం దెబ్బతింటుంది. కాబట్టి ఈ సమయంలో ఖచ్చితంగా నిద్రపోవాల్సిందే. లేదంటే కాలేయం సరిగ్గా పనిచేయదు. వ్యర్థాలు బయటికి వెళ్లవు.

- ఉదయం 3 నుంచి 5 మధ్యలో ఊపిరితిత్తులు యాక్టివ్‌గా ఉంటాయి. ఆ సమయంలో దగ్గు వస్తుందంటే ఊపిరితిత్తులు విష పదార్థాలను బయటకు పంపుతున్నాయని అర్థం చేసుకోవాలి.

## అల్లం నీటిని తాగండి.. సులభంగా బరువు తగ్గండి..!



గోదావరీ నదికి భారీగా వరదనీరు.. పెరిగిన నీటిమట్టం.. ప్రమాద హెచ్చరికలు దానిమ్మ తొక్కతో చుండ్రుకు చెక్... పండ్ల తొక్కలతో ఆరోగ్య ప్రయోజనాలెన్నో ! యూరో కప్ ఫైనల్ : ఓడిన ఫ్రాన్స్... జీర్ణించుకోలని ఫ్యాన్స్... ఈఫిల్ టవర్ వద్ద బీభత్సం! ఉప్పునీటితో ప్రయోజనాలెన్నో... బరువు కూడా తగ్గొచ్చు! విరాట్ కోహ్లీ తాగే నీరు లీటరు ఖరీదు రూ.600.. ఆ నీటి ప్రత్యేకత ఏంటి? సులువుగా బ్రువు తగ్డానికి నానా క్ష్టాలు ప్డుతున్నారా...అయితే మ్ను రోజూ వారీ డైట్‌లో చేసుకునే చిన్న చిన్న మార్పులు మంచి ఫలితాన్నిస్తుంది. నిత్యం వంటల్లో ఉపయోగించే ఆహారపదార్థాలతోనే సులువుగా బరువు తగ్గించుకోవచ్చు. ఘాటుగా ఉండే అల్లంలో ఎన్నో రకాలైన ఔషధ గుణాలున్నాయి. ఇందులో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్‌ఫ్లామేటరీ వంటి ధర్మాలతోపాటు ఎన్నో రకాల విటమిన్స్, మినరల్స్, ఇతర పోషకాలు అల్లంలో ఉన్నాయి. అంతేకాదు అల్లంలో బరువు తగ్గించే, కొవ్వును కరిగించే గుణాలు కూడా ఉన్నాయని చాలామందికి తెలీదు. అల్లం నీటిని తాగితే సులభంగా బరువు తగ్గొచ్చుట. పొట్ట, నడుము, తొడల వంటి భాగాల్లో అధికంగా పేరుకుపోయిన కొవ్వును సులభంగా తగ్గించే గుణం అల్లంలో పుష్కలంగా ఉందట. ఈ క్రమంలో జింజర్ వాటర్‌ను ఎలా తయారు చేసుకోయాలో తెల్సుకుందాం... అల్లాన్ని చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. అనంతరం ఆ ముక్కలను నీటిలో వేసి మరిగించాలి. ఇలా 10 నిమిషాలు మరిగించి వడకట్టుకోవాలి. ఇలా రెడీ చేసుకున్న నీటిని నిత్యం తాగుతుంటే సులభంగా పేరుకుపోయిన కొవ్వు కరగడం మొదలవుతుంది. అయితే కనీసం 1 లీటరు వర్కైనా జింజర్ వాటర్‌ను ప్రతిరోజు తాగాలి.

# షుగర్ ఎక్కువైతే అనర్థమే



రక్తంలో సుగర్ ఎక్కువయితే అది శరీరంలోని కణాల నుంచి నీటిని తీసుకుంటుంటుంది. దాంతో డిహైడ్రేషన్ కలుగుతుంది. అందుకే రక్తంలో సుగర్ ఎక్కువగా ఉన్నవాళ్లు డయాబెటిక్స్ దాహంతో బాధపడుతుంటారు. డయాబెటిస్ ఉన్నవాళ్లు ఆకలితో ఎందుకు అలమటిస్తుంటారంటే ఎంత తిన్నా జీర్ణమైన ఆహారం కణాలకు చేరదు కాబట్టి. వాటితోబాటు మూత్రానికి ఎక్కువసార్లు పోతున్నా, కారణం లేకుండా బరువు తగ్గిపోతున్నా, అలసట, నీరసం ఎక్కువగా ఉన్నా చూపు అలికినట్లున్నా, గాయాలై త్వరగా మానకుండా ఉన్నా, కాళ్లుచేతుల్లో తిమ్మిర్లుగా ఉంటున్నా, వయసు 30 దాటుతున్నా రక్తపరీక్షల ద్వారా డయాబెటిస్ ఉన్నది లేనిది నిర్ధారణ చేసుకోవాలి. వ్యాధి ఉంటే వైద్యుల సలహా మేరకు జాగ్రత్తపడాలి.

డయాబెటిస్‌ని అదుపులో ఉంచుకోవాలి. లేకపోతే అనర్థాలు అధికం. డయాబెటిస్ జబ్బు కాదు గానీ అన్ని జబ్బులకు మూలం, అదుపులో ఉంచు కోకపోతే. ఆర్టెరీస్ రక్తనాళాలు దెబ్బతింటాయి. ముఖ్యంగా సన్నటి రక్తనాళాలకు ముప్పు ఉంటుంది. ఈ రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోయే ప్రమాదం ఎక్కువ. అలా రక్తనాళాలలో కొవ్వు పేరుకుపోవడంవల్ల హార్ట్ ఎటాక్ లేక స్ట్రోక్‌లాంటివి రావచ్చు. పెద్ద రక్తనాళాలు మూసుకుపోయే ప్రమాదం ఉంది. కాళ్లలో రక్తనాళాలు దెబ్బతిని, గాంగ్రిన్ లాంటివి కలిగే ప్రమాదాలున్నాయి. అధిక రక్తపోటు కలగవచ్చు. అదీ గుండెకి ప్రమాదమే కదా? ఆహార నియంత్రణ చాలా అవసరం. కొవ్వు పదార్థాల్ని తగ్గించివేయాలి. కడుపునిండా తినకూడదు. ఖాళీ కడుపుతో ఉండకూడదు. నాలుగు గంటలకోసారి కొద్దికొద్దిగా తీసుకోవాలి. డయాబెటిస్‌తో నరాలు దెబ్బతింటాయి. నరాల మీద ఉండే పొర దెబ్బతినడంతో న్యూరోపతి వస్తుంది. రక్తనాళాలు దెబ్బతింటే, వాస్క్యులోపతి అంటారు. పాదవాటి రక్తనాళాలు దెబ్బతిన్నట్లే, పాదవాటి నరాలు దెబ్బతింటాయి. అందుకే పాదాలను జాగ్రత్తగా చూసుకోవాలి. వారానికొకసారైనా గోరు వెచ్చని నీటిలో పాదాల్ని ఉంచి, తర్వాత శుభ్రంగా తుడవాలి. డయాబెటిస్‌వల్ల ఒక్కోసారి మూత్ర పిండాలు పూర్తిగా దెబ్బతినవచ్చు. డయాబెటిక్ వల్ల రెటినోపతి రావచ్చు. కళ్లలోని రెటీనా దెబ్బతినడంవల్ల ఇది వస్తుంది. ఇన్‌ఫెక్షన్స్ త్వరగా రావచ్చు. క్షణాల్లో వ్యాపించవచ్చు. అంగస్తంభన, నరాలు, రక్తనాళాలు దెబ్బతినడంవల్ల తగ్గి దాంపత్య జీవితం దెబ్బతింటుంది. నరాలు దెబ్బడంవల్ల నొప్పి లేకుండా గుండె నొప్పి లాంటివి వస్తాయి. అందుకే దీనిని సైలెంట్ కిల్లర్ అంటారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని డయాబెటీస్‌ని అదుపులో ఉంచుకోవడం చాలా అవసరం.

# రింగురింగుల జుట్టుతో జాగ్రత్తసుమా!



రింగు రింగుల జుట్టు సాధారణంగా ఉండే జుట్టుకంటే పెళుసుగా ఉండటమేగాకుండా, పొటిపొడిగా ఉంటుంది.

కాబట్టి రింగుల జుట్టు ఉన్నవారు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాల్సి ఉంటుంది. రింగుల జట్టు ఉన్న వారు షాంపూతో వారానికి ఒక సారైనా తప్పకుండా తలస్నానం చేయాలి. దానివల్ల తలలో చర్మం, వెంట్రుకలు జిడ్డులేకుండా ఉంటాయి. తలస్నానానికి మాయిశ్చరైజింగ్ షాంపూ అయితే మరీ మంచిది. ఇది జుట్టు పొడిపొడిగా ఉంచేందుకు సహకరిస్తుంది. వారంలో వీలనైనన్ని సార్లు షాంపూతో తలస్నానంచేస్తే రింగుల జుట్టు జిడ్డులేకుండా ఆరోగ్యంగా ఉంటుంది. అయితే స్నానం చేసిన తరువాత రింగుల జుట్టును సహజంగానే గాలికి ఆరనివ్వాలి. అలాకాకుండా డ్రయ్యర్‌నుగనుక వాడితే జుట్టు విరిగిపోయే ప్రమాదం ఉంటుంది.

అసలే రింగు రింగులుగా ఉన్న జుట్టు మరింతగా రింగులు తిరగకుండా ఉండేందుకు యాంటిఫ్రిజ్ సిరమ్‌ను ఉపయోగించటం ఉత్తమం. ఈ సిరమ్‌ను జుట్టు కుదుళ్లనుంచీ రాస్తే సరిపోతుంది.

# చిత్రభాను

## మలైకా మార్కెట్ కి సన్నీ చెక్ పెడుతోందా??





ఇటీవల హీరోయిన్‌గా పెద్దగా అవకాశాలు లేకపోవడంతో ఐటమ్ సాంగ్స్‌పైనే ఎక్కువ ద ృష్టి పెట్టింది బాలీవుడ్ భామ సన్నీ లియోన్. తాజాగా మరో ఐటమ్ సాంగ్ చేసేందుకు రెడీ అవుతున్న పోర్న్ బాంబ్ సన్నీ ఈ సారి అందాల ఆరబోతతో అల్లల్లాడించబోతోందట. ఓ వైపు అడల్ట్ సినిమాల్లో హీరోయిన్‌గా చేస్తూనే మరోవైపు ఐటమ్ క్వీన్ గా ఎదిగిన సన్నీ లియోన్ ఈ మధ్య రూట్ మార్చిందని తెలుస్తోంది. ఇటీవలే ఓ పాపాయిని దత్తత తీసుకున్న సన్నీ.. హీరోయిన్ ఆఫర్స్ తగ్గుముఖం పట్టడంతో రెండు చేతులా ఐటమ్ సాంగ్స్ చేసేస్తోంది. ఎక్కడ నుంచి కబురొస్తే అక్కడ రెక్కలు కట్టుకుని వాలిపోతోంది. తన అందచందాలతో కుర్రకారు మతులు పోగొడుతున్న బాలీవుడ్ భామ సన్నీ లియోన్ భూమి చిత్రంలో ఐటెం సాంగ్ చేసిన సంగతి తెలిసిందే. ఇటీవల ఈ సాంగ్ మేకింగ్ లోని కొన్ని ఫోటోలను విడుదల చేశారు. ఇవి ఫ్యాన్స్ కి మాంచి కిక్ ఇచ్చాయి. ఇక తాజాగా ట్రిప్పి ట్రిప్పి సాంగ్ ఫుల్ వీడియో సాంగ్ ని రిలీజ్ చేశారు. ఇందులో సన్నీ తన గ్రూప్ తో చేసిన సందడి అంతా ఇంతా కాదు . బ్లాక్ కలర్ డ్రెస్ లో ఈ ఐటెం బ్యూటీ మాస్త్ ఫిదా చేసింది. ఇక బాహుబలి హిందీ వర్షెన్ లో ప్రభాస్ క్యారెక్టర్ కి వాయిస్ అందించిన శరద్ కేల్కర్ కూడా ఈ సాంగ్ లో కనిపిస్తాడు. ప్రియా సరైయా రాసిన ట్రిప్పి ట్రిప్పి పాటని నేహ కాక్కార్, బెన్నీ డయాల్, బ్రిజేష్ శాండిల్య, బాద్ షా పాడారు. తాను నటించే హాట్ కంటెంట్ సినిమాలు వర్కౌట్ కాకపోతుండడంతో ఎక్కువగా ఐటెం సాంగ్స్‌కే పరిమితమవుతోంది సన్నీలియోన్. ఈ విషయంలో సన్నీకి క్రేజ్ బాగా ఉండడంతో చాలామంది బాలీవుడ్ దర్శకనిర్మాతలు ఆమెతో స్పెషల్ స్టెప్స్ వేయించేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ ఏడాది జనవరిలో ప్రేక్షకుల ముందుకొచ్చిన రాయిస్ సినిమాలో 'లైలా మై లైలా' అంటూ స్టెప్పులేసిన సన్నీ.. ఆ సినిమాకు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచిందనడంలో ఎలాంటి సందేహం లేదు. రాయిస్ మూవీ ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయినా సన్నీలియోన్ సాంగ్ మాత్రం దుమ్ములేపేసింది. ఇక త్వరలోనే ఆడియన్స్ ముందుకు రాబోయే 'బాద్‌షాహెూ' సినిమాలోనూ సన్నీలియోన్ స్పెషల్ సాంగ్ ఎక్కువ మంది ద ృష్టిని ఆకర్షిస్తోంది. ఈ సినిమాకు సన్నీ సాంగ్ ప్లస్ అవుతుందని బీటౌన్ వర్గాలు అంటున్నాయి.



## దీపిక నగ్నంగా.. ఫోటో లీక్

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపిక పదుకోన్ తరచూ ఏదో ఒక మేగజైన్ కోసం హాట్ హాట్‌గా ఫోజులు ఇవ్వడం సాధారణమైన విషయమే. అయితే ఇటీవల మాగ్జిమ్ అనే మేగజైన్ కోసం దీపిక పదుకోన్ నగ్నంగా ఫోజులు ఇచ్చినట్లు ఉన్న ఓ ఫిక్ ఇంటర్నెట్లో వైరల్ అయింది. నగ్నంగా ఉన్న ఒక నల్లజాతీయుడితో కలిసి దీపిక న్యూడ్ ఫోజు ఇచ్చినట్లు ఉన్న ఈ పిక్ చూసి అంతా షాకయ్యారు. హాలీవుడ్లో అవకాశాలు వస్తే మాత్రం... మరీ ఇంత బరితెగింపు అవసరమా? అంటూ కొందరు తిట్టిపోశారు. అయితే అలా తిట్టిపోసిన వారంతా అసలు విషయం తెలిసి నాలిక్కరుచుకున్నారు. దీపిక పదుకోన్ నగ్నంగా ఫోజులు ఇచ్చినట్లు ఉన్న ఆ పిక్ రియల్ కాదని..... దీపిక ఫేస్‌తో మారొఫేగ్ చేసి ఈ న్యూడ్ పిక్ క్రియేట్ చేశారని నిపుణులు తేల్చేశారు.

## 'రాజా ది గ్రేట్' హాలీవుడ్ సినిమాకి కాపీఅంటున్నారు

టాలీవుడ్ లో మాస్ మహారాజగా పేరొందిన 'రవితేజ' సినిమా కోసం అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. 'బెంగాల్ టైగర్' సినిమా అనంతరం ఆయన ఏ సినిమా ఒప్పుకోలేదనే సంగతి తెలిసిందే. తాజాగా ఆయన రెండు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమౌతున్నాడు.

కథలు నచ్చకపోవడం..ఇతరత్రా కారణాలతో 'రవితేజ' కొన్ని రోజుల వరకు సినిమాలకు దూరంగా ఉన్నాడు. అనంతరం 'రాజా ది గ్రేట్'..'టచ్ చేసి చూడు' సినిమాలకు మాస్ మహారాజ గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. అనిల్ రావిపూడి దర్శకుడిగా..దిల్ రాజు నిర్మాతగా 'రాజా ది గ్రేట్' సినిమా రూపొందుతోంది. ఈ సినిమాలో 'రవితేజ' అంధుడిగా నటించనున్నాడు. 'మెహరీన్' హీరోయిన్ గా నటిస్తోంది. దిల్ రాజు నిర్మాణంలో అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'రాజా ది గ్రేట్' సినిమాలో రవితేజ అంధుడిగా ఛాలెంజింగ్ రోల్‌లో కనిపించబోతున్నాడు. ఇక బ్లైండ్ రోల్ లోనూ రవితేజ.. 'రాజా ది గ్రేట్' టీజర్‌లో తనదైన మాస్ మార్క్ ను చూపించాడు. అయితే.. టీజర్ విడుదలైన దగ్గరనుంచి ఈ సినిమా.. హాలీవుడ్ మూవీ 'బ్లైండ్ ఫ్యూరీ'కి కాపీ అనే ప్రచారం సాగుతోంది. 'బెంగాల్ టైగర్' తర్వాత సంవత్సరంన్నరగా సినిమాలు ఏమీ చేయకుండా కేవలం సబ్జెక్ట్ ఎన్నుకోవడానికే సమయాన్ని కేటాయించాడు రవితేజ. అలా మాస్ మహారాజ ఎంపిక చేసుకున్నవే 'రాజా ది గ్రేట్', 'టచ్ చేసి చూడు' సినిమాలు.



## సినిమా ఛాన్సులేని.. అనుపమ

అ..ఆ..తో అరంగేట్రం చేసిన ఈ మలయాళీ సుందరి.. ఆ తర్వాత ప్రేమమ్ తో కూడా మరో సూపర్ హిట్ కొట్టింది. రీసెంట్ గా సంక్రాంతికి వచ్చిన శతమానం భవతితో మరో బ్లాక్ బస్టర్ సాధించి.. హ్యాట్రిక్ కొట్టేసింది ఈ బ్యూటీకి టాలీవుడ్ లో లక్కీ బ్యూటీ అనే పేరు వచ్చేసింది. అయినా చాన్సులు మాత్రం రావటం లేదు. అలా ఆమెను దూరం పెట్టటానికి దర్శకులు, నిర్మాతలు చెప్తున్న కారణమూ పాపం అనిపించేలా ఉంది...

ఆన్ స్క్రీన్ పై అందాల ఆరబోత విషయంలో అనుపమ కొన్ని రిస్ట్రిక్షన్స్ పెడుతందనే టాక్ ఉంది. అందుకే రామ్ చరణ్-సుకుమార్ సినిమాలోను.. నాని మూవీలోను అవకాశం కోల్పోయిందని టాక్. ఆ విషయంపై స్పష్టంగా చెప్పలేం కానీ.. ఆఫ్ స్క్రీన్ లో మాత్రం అమ్మడు ఓ రేంజ్ లో మతిపోగొట్టేస్తోంది. సక్సెస్ మీట్ కు చక్కగా పద్ధతిగా తెలుగమ్మాయి టైపులో చీరకట్టులో వచ్చేసి తెలుగులో మాట్లాడేసింది అనుపమ. కానీ చీరకట్టులో ఎన్నేసి అందాలను చూపించచ్చో.. ఎంత గ్లామర్ ఒలికించచ్చో.. ఆ మొత్తం పలికించేసింది. అయితే ఎంత అందం ఒలకబోసినా, లక్కీ బ్యూటీ అనిపించుకున్నా.. అవకాశాలు మాత్రం అంతంత మాత్రంగానే ఉన్నాయి. అందంగా లేకపోతేనే, నటించడం రాకపోతేనే హీరోయిన్‌గా అవకాశాలు రాకపోవచ్చు. కానీ ఓ హీరోయిన్ విషయంలో ఆమె ఎత్తు ఆమెకు శాపంగా మారిందట! తెలుగులో చేసినవి తక్కువ సినిమాలే అయినా ఎక్కువ పేరు తెచ్చుకున్న హీరోయిన్‌గా అనుపమా పరమేశ్వరన్‌కు మంచి పేరుంది. అయితే ఆమె ఎత్తు తక్కువగా ఉండడం, టాలీవుడ్‌లో అందరూ హీరోలు దాదాపు ఆరడుగులు ఎత్తు ఉండడంతో వారి పక్కన అనుపమ మరీ పొట్టిగా కనిపిస్తుందని ఆమెకు అవకాశాలు ఇవ్వడం లేదట! తెలుగులో 'శతమానంభవతి' తరువాత అనుపమ కొందరు దర్శకులను కలిసి అవకాశావలు అడిగితే నువ్వు పొట్టిగా ఉన్నావు కనుక ఛాన్సులు ఇవ్వడం కుదరదు అని ముఖం మీదే చెప్పేశారట.



# క్యాబ్ డ్రైవర్‌ను బెదిరించి.. పర్సు లాక్కొని..



హైదరాబాద్: క్యాబ్ డ్రైవరును బెదిరించి, అతనివద్ద నుంచి బలవంతంగా రూ.2 వేలు కలిగి ఉన్న పర్సును లాక్కొని ఉడాయించిన నలుగురు నిందితులను బోయిన్‌పల్లి పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. బేగంపేట ఏసీపీ రంగారావు తన కార్యాలయంలో వివరాలను వెల్లడించారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం మెట్టుపల్లి గ్రామానికి చెందిన జె.సురేశ్(21) ప్రస్తుతం నల్లకుంట తిలక్‌నగర్‌లో నివాసముంటూ మాదాపూర్‌లోని వూబర్ సంస్థలో క్యాబ్ డ్రె%వర్‌గా పని చేస్తున్నాడు. బజార్‌ఘాట్ నుంచి నలుగురిని కారులో ఎక్కించుకొని తాడుబంద్ క్రాస్ రోడ్డు సమీపంలోకి చేరుకోగానే ఆ యువకులు బలవంతంగా బెదిరించి.. సురేశ్ జేబులోని రూ.2 వేల పర్సు లాక్కొని పరారయ్యారు. తాడుబంద్ ముస్లిం శ్మశానవాటిక వద్ద కారును ఆపించి ఉడాయించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేసి.. నాంపల్లి, ఆఘాపురాకు చెందిన ఎండి ఫయాజ్‌అహ్మద్(21), హరిప్రసాద్ అలియాస్ బబ్లూ(21), బిర్జు నర్సింగ్ అలియాస్ బల్లు(21), గోలూరు మోహన్‌కుమార్ అలియాస్ విక్కీ(20)లను అదుపులోకి తీసుకుని విచారించడంతో వారు నేరాన్ని అంగీకరించారు. సమావేశంలో ఇన్‌స్పెక్టర్ జి.శ్రీధర్, డీఐ సుధీర్‌కుమార్, డీఎస్సై ఎం.శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కింగ్‌బాక్సర్.. మేవెదర్

## సూపర్‌ఫైట్‌లో నెగ్గిన అమెరికా దిగ్గజం

న్యూఢిల్లీః ప్రపంచ చరిత్రలోనే అత్యంత ఖరీదైన బౌట్.. ప్రపంచం మొత్తాన్ని తమవైపు తిప్పుకున్న బౌట్.. ఫైట్ ఆఫ్ ద మిలీనియమ్.. మొత్తానికి ముగిసింది. వెల్టర్ వెయిట్ విభాగంలో ఇప్పటివరకు ఓటమి ఎరుగని మాజీ ప్రపంచ ఛాంపియన్ ఫ్లాయిడ్ మేవెదర్ బాక్సింగ్ రింగ్‌లో తనకు తిరుగులేదని మరోసారి చాటిచెప్పాడు. అల్టిమేట్ ఫైటింగ్ ఛాంపియన్‌షిప్ (యూఎఫ్‌సీ) లైట్ వెయిట్ ఛాంపియన్ అయిన ఐరిష్ జాతీయుడు మెక్ గ్రెగోర్ని మేవెదర్ అనూహ్య రీతిలో గెలిచాడు. దీంతో కెరీర్‌లో వరసగా 50వ విజయాన్ని మేవెవదర్ నమోదు చేశాడు. 40 ఏళ్ల వయసులోనూ ప్రత్యర్థిపై విరుచుకుపడిన తీరు అద్భుతం. మరోవైపు మెక్ గ్రెగోర్ వయసు 28 ఏళ్లు కావడం విశేషం.

భారత కాలమానం ప్రకారం ఆదివారం 9 గంటలకు లాస్ వెగాస్‌లోని టి-మొబైల్ అరీనాలో జరిగిన ఈ సూపర్ ఫైట్‌లో అమెరికా స్టార్ ఫైటర్ మేవెదర్ విజేతగా నిలిచాడు. 10 రౌండ్లపాటు జరిగిన మ్యాచ్‌లో పాయింట్ల ఆధారంగా మేవెదర్ గెలుపొందినట్టు నిర్వాహకులు ప్రకటించారు. తొలి రౌండు నుంచి గ్రెగోర్ ఆధిపత్యం కనిపించగా, ఐదో రౌండ్ నుంచి ఆట తీరును మేవెదర్ మార్చేశాడు. ప్రత్యర్థికి ఎంతమాత్రమూ అవకాశం ఇవ్వకుండా రెచ్చిపోయాడు. పంచ్‌ల వర్షం కురిపిస్తూ ఆధిపత్యం చెలాయించాడు. దీంతో 12 రౌండ్ల పాటు జరగాల్సిన ఫౌట్ 10 రౌండ్లకే ముగిసింది. మేవెదర్ పంచ్‌లకు తట్టుకోలేక అలసిపోయిన మెక్ గ్రెగోర్ 10 రౌండ్లో చేతులెత్తేశాడు.




ఫైట్ ఆఫ్ ద మిలీనియమ్‌లో గెలిచిన ఫ్లాయిడ్ మేవెదర్‌కు 200 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 1270 కోట్లు) ప్రైజ్ మనీ అందనుండగా.. మెక్ గ్రెగోర్‌కు 100 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 630 కోట్లు) అందనుంది. కాగా, ఈ బౌట్‌కు పే ఫర్ వ్యూ ద్వారానే 89.5 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 570 కోట్లు) వచ్చినట్లు సమాచారం. ఇదిలా ఉండగా సూపర్ ఫైట్ ముగిసిన అనంతరం మేవెదర్ తన రిటైర్మెంట్‌ను ప్రకటించాడు. 50-0 రికార్డుతో తన కెరీర్‌ను ముగించాడు.

# భవిష్యత్తులో చైనాతో మరిన్ని సమస్యలు

డోక్లామ్ వివాదంలో చైనా వైఖరిని ఆర్మీ చీఫ్ బిపన్ రావత్ తప్పుబట్టారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతమవుతాయని ఆయన అన్నారు. ఈ వివాదంపై జూన్ 16 నాటి పరిస్థితి కొనసాగాలని ఇరు దేశాల అధికారుల మధ్య జరిగిన సమావేశంలో సూచించాం కానీ ఇప్పటి వరకు ఎలాంటి స్పందన లేదని ఆయన అన్నారు. దీనిపై రాజకీయ, దౌత్యపరమైన పరిష్కారమే సరైందని నమ్ముతున్నామని రావత్ అన్నారు. పుణేలోని సావిత్రీబాయ్ పూలే యూనివర్సిటీలో శనివారం భౌగోళిక వ్యవహారంలో భారత్ ఎదుర్కొంటున్న సవాళ్లు జనరల్ బీసీ జోషి మెమోరియల్ లెక్చర్ పేరుతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని ప్రసంగించారు.

డోక్లామ్ వివాదానికి త్వరలో పరిష్కారం లభిస్తుందని... కానీ సైన్యం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లడఖ్ ప్రాంతంలో చైనా, ఇండియా సైన్యం మధ్య చోటుచేసుకున్న వివాదం గురించి ప్రస్తావించారు. భారత్, చైనాల మధ్య ఇప్పటి వరకు అధికారికంగా ఎలాంటి నియంత్రణ రేఖను ఏర్పాటు చేయాలేదని, ఎవరికి వారు తమకు తోచిన విధంగా వారు ఊహించుకుంటున్నారని, కొన్నిసార్లు పరిమితికి మించి ఘర్షణ వాతావరణం నెలకొంటుందని రావత్ పేర్కొన్నారు.

ప్రస్తుతం సాధారణ పరిస్థితుల నెలకొని, శాంతి నెలకొల్పడమే తమ లక్ష్యమని ఆయన వెల్లడించారు. సైనిక దళాల సాయుధీకరణ, శక్తి సామర్థ్యంలో చైనా గణనీయమైన పురోగతి సాధించిందని, ఇది పొరుగు దేశాల భద్రతపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు.

దీంతో పొరుగు దేశాలు ప్రత్యేకంగా పాకిస్థాన్, మాల్దీవులు, శ్రీలంక, మాయన్మార్‌తో రక్షణ, ఆర్థిక భాగస్వామి పేరుతో ఉద్రిక్తతలు రేపుతోందని తెలిపారు. చైనా పాకిస్థాన్ ఎకనమిక్ కారిడార్ భారత్ సార్వభౌమత్వానికి పెను ప్రమాదంగా పరిణమించిందని వ్యాఖ్యానించారు. చైనా మద్దతులో పాకిస్థాన్‌లో ప్రాంతీయ ఉగ్రవాదం మరింత బలపడిందని, తీవ్రవాద సంస్థలకు ఆ దేశం స్వర్గంగా మారిందని రావత్ తెలియజేశారు.

దీంతో భారత్‌లోకి సరిహద్దుల గుండా చొరబాట్లను ప్రొత్సహిస్తూ తీవ్రవాదులను పంపుతోందని ఆరోపించారు. లెఫ్టినెంట్ కల్నల్ ప్రసాద్ పొరోహిత్ కేసుపై వ్యాఖ్యానించాడానికి నిరాకరించిన జనరల్ బిపిన్ రావత్, ప్రస్తుతం దీనిపై న్యాయవిచారణ కొనసాగుతోందని అన్నారు.

# సబ్ జూనియర్ జూడో పోటీలు ప్రారంభం

కరీంనగర్ : విద్యార్థుల్లో ఆత్మరక్షణకు, ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకునేందుకు జూడో ఎంతగానో ఉపయోగపడుతుందని నగరపాలక సంస్థ కమిషనర్ శశాంక అన్నారు. నగరంలోని సాయి మానేరు ఉన్నత పాఠశాలలో జూడో అసోసియేషన్ ఆధ్వర్యలో ఉమ్మడి జిల్లా స్థాయి సబ్-జూనియర్ జూడో పోటీలను నిర్వహించారు. కార్యక్రమానికి కమిషనర్ హాజరై క్రీడా పోటీలను ప్రారభించి మాట్లాడారు.

ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరు నిత్యజీవితంలో ఏదో ఒక క్రీడల్లో రాణించాలని సూచించారు. క్రీడాకారులు గెలుపు ఓటమిలను సమానంగా తీసుకున్నప్పుడే ఉన్నత స్థాయికి చేరుకుంటారని చెప్పారు. అందుకు తగిన ప్రణాళికను సిద్ధం చేసుకొని నడుచుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. జూడో సంఘం అధ్యక్షుడు అనంతరెడ్డి మాట్లాడుతూ క్రీడలతో శారరీక, మానసిక ఉల్లాసం పెంపొందుతుందన్నారు. రెండు సంవత్సరాల కింద మానేరు విద్యా సంస్థ ఆధ్వర్యంలో జూడో అకాడమీని ప్రారంభించి రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలు నిర్వహించామన్నారు. ఉమ్మడి జిల్లా స్థాయిలో ప్రతిభ చూపిన క్రీడాకారులను సెప్టెంబర్ 1 నుంచి 3వ తేదీ వరకు పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని అసోసియేషన్ కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఒలింపిక్ సంఘం బాధ్యులు టి.రమేశ్‌రెడ్డి, సి.ఎ.నిరంజనాచారి, బి.మధుసూదన్‌రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ సి.పి.జాన్సన్ వ్యాయామ ఉపాధ్యాయులు రవిమాత్రే, రమణా, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 29 నుంచి బాలల సైన్స్ కాంగ్రెస్ సదస్సులు

గన్‌ఫౌండ్రి: కేంద్ర ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక మండలి సూచనల మేరకు తెలంగాణ రాష్ట్ర సాంకేతిక మండలి సహకారంతో బాలల జాతీయ సైన్స్ కాంగ్రెస్-2017 జిల్లా స్థాయి పోటీలను అక్టోబరు మూడో వారంలో నిర్వహించనున్నట్లు హైదరాబాదు విద్యా జిల్లా విద్యాశాఖాధికారి రమేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులను సంసిద్ధులను చేసేందుకు గానూ బాలల జాతీయ సైన్స్ కాంగ్రెస్-2017పై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు వివరించారు. 29న సికింద్రాబాదు కీస్ బాలికల ఉన్నత పాఠశాల, 30న ఎర్రగడ్డ సెయింట్ థెరీసా బాలికల ఉన్నత పాఠశాల, 31న హిమాయత్‌నగర్ కేశవ స్మారక ఉన్నత పాఠశాల, 31న బహదూర్‌పుర బాయిస్ టౌన్ పాఠశాలలో జరుగుతాయని వివరించారు. సుస్థిర అభివృద్ధికి విజ్ఞాన శాస్త్రం.. దివ్యాంగుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి అంశాలపై దృష్టి సారిస్తారని చెప్పారు. అక్టోబరు 28, 29 తేదీల్లో హయత్‌నగర్‌లోని షైన్ పాఠశాలలో రాష్ట్ర స్థాయి పోటీలు, డిసెంబరు 27వ తేది నుంచి 31 వరకు గుజరాత్‌లోని అహ్మాదాబాద్‌లో జాతీయ స్థాయి పోటీలు జరుగుతాయని తెలిపారు.

# కాకినాడ ప్రజలను మభ్యపెడుతున్నారు



నెల్లూరు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్మార్ట్‌సిటీ పేరుతో కాకినాడ ప్రజలను మభ్యపెడుతున్నాయని పీసీసీ చీఫ్ రఘువీరారెడ్డి ఆరోపించారు. స్మార్ట్‌సిటీ పథకం కింద కాకినాడకు ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని అన్నారు..కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు కాకినాడ వచ్చిన ఆయన పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. 2004 నుంచి 2014 వరకు కాకినాడకు కాంగ్రెస్ ప్రభుత్వ చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన బ్రోచర్‌ను ఆయన విడుదల చేశారు.

కాంగ్రెస్ బలమున్న 17 వార్డుల్లో అభ్యర్థులను పోటీలో నిలిపినట్లు చెప్పారు. రాష్ట్రంలో నిర్మాణాత్మకమైన ప్రతిపక్షంగా వ్యవహరించాలన్న ఉద్దేశంతో ఉన్నట్లు పేర్కొన్నారు.

# నేత్రదానం చేసిన సంయుక్త కలెక్టర్ ప్రశాంతి

మెహిదీపట్నం: జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా హైదరాబాద్ జాయింట్ కలెక్టర్ ప్రశాంతి.. నేత్రదానం చేశారు. ఇందుకు సంబంధించిన పత్రాలను జాతీయ అంధత్వ నివారణ పథకం హైదాబాద్ జిల్లా అధికారి, సరోజిని దేవి కంటి ఆస్పత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డా.రవీందర్‌గౌడ్‌కు ఆమె అందజేశారు. అంతకు ముందు నేత్రదాన పక్షోత్సవాలను సంబంధించిన గోడ పత్రికలను జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ పక్షోత్సవాలు సెప్టెంబరు 8 వరకు కొనసాగుతాయని డా.రవీందర్‌గౌడ్ చెప్పారు.

# కరెన్సీ నోట్ల వాడకం తగ్గాలి



బెంగళూరు : నే ం ా ల ు , అవినీతి రోజు ంో జు క ా పెరుగుతున్నా య ం ం టే , అందు కు కారణం నగదు వాడకమేనని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ అన్నారు. ఈ దురవస్థ నుంచి బయటపడటానికి మన దేశం తక్కువ నగదు వాడకం నుంచి నగదు రహిత ఆర్థిక వ్యవస్థకు మారుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. విజయ బ్యాంక్ ఆధ్వర్యంలో శనివారం 100 డిజిటల్ గ్రామాలు, 100 శాఖలు, 100 ఏటీఎంలను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. భారతదేశం నగదును ఉపయోగించే దేశమని జైట్లీ చెప్పారు. ఆర్థిక, సాంఘిక లావాదేవీలన్నీ నగదుతోనే జరుగుతున్నాయన్నారు. లెక్కాపత్రాలు లేకుండా జరుగుతున్న లావాదేవీల వల్ల అటు ప్రజలకు నష్టం జరుగుతోందని, ఇటు ప్రభుత్వం పన్ను ఎగవేతదారుల వల్ల బాధపడుతోందని వివరించారు. నేరాలు, ఉగ్ర వాదం, అవినీతి వృద్ధి చెందడానికి కారణమన్నారు.




# పచ్చదన పరిసరాలే ప్రగతికి సోపానాలు

## జిల్లా పాలనాధికారి సర్ఫరాజ్ అహ్మద్

హైదరాబాద్: ప్రజారోగ్యానికి ప్రతికూలంగా మారిన కాలుష్యభూతాన్ని తరమాలంటే పచ్చదనమే మార్గమని జిల్లా పాలనాధికారి సర్ఫరాజ్ అహ్మద్ అన్నారు. పరిసరాలను పచ్చదనంతో నింపి భావిపౌరులకు ఆరోగ్యకర జీవితాన్ని అందిద్దామని వివరించారు. పశుసంవర్థక శాఖ ఘనీకృత ఆబోతుల వీర్య సేకరణ కేంద్రంలో రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ ఛైర్మన్ సీహెచ్ రాజేశ్వర్‌రావుతో కలిసి మొక్కలను నాటారు. జిల్లాలో మూడో విడత హరితహారం కార్యక్రమాన్ని గత నెల 12న రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారని అన్నారు. 1.10 కోట్ల మొక్కలు నాటడం లక్ష్యంగా ఇప్పటికే 50 లక్షలకు పైగా మొక్కలను నాటామని వివరించారు. వర్షాభావ పరిస్థితుల క్రమంలో అనుకున్నస్థాయిలో మొక్కలను నాటలేకపోయామని, ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున హరితహారాన్ని వేగవంతం చేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ శశాంక, పశుసంవర్థకశాఖ సంయుక్త సంచాలకులు విక్రమ్‌కుమార్ పాల్గొన్నారు.



VIJAYABHANU - Hyderabad

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published from ANH Apartments, Block-A, Flat No. 508, Bazar Ghat, Red Hills, Hyderabad-500 004. and printed at **VIJAYABHANU PRESS**, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003. R.N.I. No. 37754/81. Postal Regd. No. H-HD-1017/2006-08, Phone : 040 23370933, Fax : 040 66770933, Cell: 9701529570 ☆ e-mail: vijayabhanudaily@gmail.com